

మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

GSTIN 37AMRPM5719R1ZX

RNI-APTEL/2023/88162

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 33 | సోమవారం 02 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3


## బ్యాలెన్స్ కుదిరింది... కేంద్ర బడ్జెట్‌పై మంత్రి నారా లోకేశ్ స్పందన



## కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్.. వాస్తవాలను విస్మరించారన్న రాహుల్



నిరుద్యోగం, రైతుల కష్టాలను ప్రభుత్వం విస్మరించిందని రాహుల్ ఆరోపణ

స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమన్న అఖిలేశ్ యాదవ్

ఇది కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని విమర్శ

2లో

## ఇబ్రహీంపట్నంలో హైటెన్షన్.. జోగి రమేశ్ ఇంటికి నిప్పు



మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై టీడీపీ కార్యకర్తల దాడి

విజయవాడ ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం

నివాసానికి నిప్పు పెట్టి, ఫ్లెక్సీలను తగులబెట్టిన ఆందోళనకారులు

చంద్రబాబు, లోకేశ్‌పై వ్యాఖ్యలకు నిరసనగా ఈ ఘటన

2లో

## సిట్ విచారణకు ముందు కేసీఆర్ భావోద్వేగం!



ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను విచారిస్తున్న సిట్ అధికారులు

ఉద్యమ వ్యూహాలు రచించిన గదిలోనే విచారణపై కేసీఆర్ ఆవేదన

విచారణకు న్యాయవాదులను అనుమతించని సిట్

నందినగర్ నివాసం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

2లో

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిట్ విచారణ ఎదుర్కొంటున్నారు. నందినగంలోని ఆయన నివాసంలో ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి

# పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం

## కుప్పం నుంచి చంద్రబాబు స్ట్రాంగ్ మెసేజ్!

కుప్పంలో కార్యకర్తలతో చంద్రబాబు సమావేశం

నిజంగా కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని భరోసా

పనితీరు బాగోకపోతే నిర్మొహమాటంగా పక్కన పెడతానని హెచ్చరిక

కుప్పం మోడల్‌నే రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్నామన్న ముఖ్యమంత్రి

ఒకే సీజన్‌లో కుప్పానికి హంద్రీ-నీవా జలాలు తెచ్చామని వెల్లడి

రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపించామని వ్యాఖ్య

2లో





ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తన సొంత నియోజకవర్గం కుప్పంపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. కుప్పంలో ఆదివారం నాడు నియోజకవర్గ కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించి, పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తలను వెతుక్కుని వచ్చి గౌరవిస్తానని భరోసా ఇస్తూనే, పనితీరు మార్చుకోని నేతలకు గట్టి హెచ్చరికలు పంపారు. ఇదే సమావేశంలో, నాడు నారా లోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మూడేళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా రూపొందించిన ప్రత్యేక గీతాన్ని చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికి ఉన్నత పదవులు వాటంతట అవే వస్తాయని అన్నారు. "ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టకున్నా పార్టీ జెండా మోసిన షణ్ముఖ రెడ్డికి చిత్తూరు పార్లమెంట్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడమే ఇందుకు నిదర్శనం. నిన్నటి వరకు సామాన్య కార్యకర్తగా ఉన్న ఆయన, ఈరోజు పార్లమెంట్ అధ్యక్షుడయ్యారు. ఇదే తెలుగుదేశం పార్టీలో ఉండే గుర్తింపు" అని పేర్కొన్నారు. తన కష్టాన్ని గుర్తించినందుకు షణ్ముఖ రెడ్డి భావోద్వేగానికి గురై అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బడ్జెట్ దెబ్బ..

## కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు




కేంద్ర బడ్జెట్ రోజున భారీగా పతనమైన స్టాక్ మార్కెట్లు

ఫ్యూచర్స్, ఆప్షన్స్‌పై ఎస్టీటీ పెంపుతో అమ్మకాల ఒత్తిడి

గత ఆరేళ్లలో బడ్జెట్ రోజున ఇదే అతిపెద్ద నష్టం

కుప్పకూలిన పీఎస్‌యూ బ్యాంకింగ్, మెటల్ షేర్లు

ప్రతికూల మార్కెట్‌లోనూ లాభపడిన ఐటీ రంగం

2లో

కేంద్ర బడ్జెట్ 2026 ప్రకటన స్టాక్ మార్కెట్లకు భారీ షాక్ ఇచ్చింది. ఫ్యూచర్స్, ఆప్షన్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ (ఎస్టీటీ) పెంచాలన్న ప్రభుత్వ నిర్ణయంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడ్డారు. ఫలితంగా, గత ఆరేళ్లలో బడ్జెట్ రోజున సూచీలు ఇంత భారీగా పతనం కావడం ఇదే తొలిసారి. శనివారం జరిగిన ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో సెన్సెక్స్, నిఫ్టీలు దాదాపు 2 శాతం మేర నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 80,723 వద్ద స్థిరపడగా, నిఫ్టీ 495 పాయింట్లు కోల్పోయి 24,825 వద్ద ముగిసింది. అయితే, రోజు మధ్యలో అమ్మకాల ఒత్తిడి తారాస్థాయికి చేరడంతో సెన్సెక్స్ ఏకంగా 3,000 పాయింట్ల వరకు పతనమై 79,899.42 వద్ద ఇంట్రా-డే కనిష్ఠాన్ని తాకింది. నిఫ్టీ కూడా 24,572 స్థాయికి పడిపోయింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఎస్టీటీ పెంపును ప్రకటించడమే

## ఆర్థిక పునాదులను బలోపేతం చేసేలా బడ్జెట్

ప్రధాని మోడీ దార్శనికతకు అద్దం పట్టింది

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్య

2లో



## కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి కొత్త అవకాశాలు

ఫార్వర్డ్ లుకింగ్ బడ్జెట్ అని పేర్కొన్న సిఎం చంద్రబాబు

2లో




## బడ్జెట్ లో ఎన్నారైలకు శుభవార్త చెప్పిన నిర్మల

విదేశాల్లోని భారతీయులకు స్టాక్స్‌లో పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్

ఎన్నారైల వ్యక్తిగత పెట్టుబడి పరిమితి 5 శాతం నుంచి 10 శాతానికి పెంపు

కంపెనీల్లో మొత్తం విదేశీ వాటా పరిమితి 10 శాతం నుంచి 24 శాతానికి పెంపు

పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ ద్వారా పెట్టుబడులకు అనుమతి

దీర్ఘకాలిక విదేశీ మూలధనాన్ని ఆకర్షించడమే ప్రభుత్వ లక్ష్యం

2లో



విదేశాల్లో నివసిస్తున్న భారతీయులకు (ప్రవాసులు) కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై వారు పోర్ట్‌ఫోలియో ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ (ౡ×ూ) ద్వారా భారత స్టాక్ మార్కెట్లో నేరుగా పెట్టుబడులు

## అంబటి రాంబాబుకు వైద్య పరీక్షలు పూర్తి..



సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో అంబటి రాంబాబు అరెస్ట్

నిన్న రాత్రి నల్లపాడు పోలీస్ స్టేషన్ కు తరలింపు

ఈ సాయంత్రం గుంటూరు జీజీహెచ్ లో వైద్య పరీక్షలు

2లో

## రాత్రికి రాత్రే.. భూఫట్



మొక్కలు నాటి.. రాళ్లుపాతి.. కంచెలు వేసి..!

యథేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

పాగా వేసిన వైసీపీ నాయకులు

దీని విలువ రూ.5కోట్లపైనే..!

గత ప్రభుత్వంలో నకిలీ పత్రాలతో ప్లాట్లు వేసి విక్రయం

పత్రికల్లో వచ్చిన కథనాలతో భూమిలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ అధికారులు

వైసీపీ ప్రభుత్వం చివరలో చక్రంతిప్పిన కబ్జాదారులు

వీఆర్వోకి తాయిలాలు ఇచ్చి రికార్డులో మార్పులు

గత అధికారుల మోసాలతో దిక్కుతోచని పరిస్థితిలో రెవెన్యూ యంత్రాంగం

2లో

# ఇబ్రహీంపట్నంలో హైటెన్షన్..

## జోగి రమేశ్ ఇంటికి నిప్పు

విజయవాడ సమీపంలోని కృష్ణా జిల్లా ఇబ్రహీంపట్నంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ నివాసాన్ని తెలుగుదేశం పార్టీ శ్రేణులు ముట్టడించాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో ఒక్కసారిగా భయానక వాతావరణం ఏర్పడింది. టీడీపీ అధినేత చంద్రబాబు, నారా లోకేశ్‌పై జోగి రమేశ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ టీడీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో ఆయన నివాసానికి చేరుకున్నారు. తొలుత ఇంటిపై రాళ్లతో దాడి చేసి, ఆ తర్వాత ఇంటికి నిప్పుపెట్టారు. ఇంటి చుట్టూ ఉన్న వైసీపీ ఫ్లెక్సీలను కూడా దగ్ధం చేశారు. దాడి సమయంలో జోగి రమేశ్ ఇంట్లో లేరు. ఈ ఘటనలో ఇంటి మొదట అంతస్తులో మంటలు ఎగిసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండగా, పోలీసులు భారీగా మోహరించి పరిస్థితిని శాంతింపజేసేందుకు చర్యలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ దాడిలో ఎవరికీ గాయాలు కాలేదని, అయితే ఇంటికి మాత్రం తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. ఉన్నతాధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు.

# ఆర్థిక పునాదులను బలోపేతం చేసేలా బడ్జెట్

ప్రధాని నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం సమర్పించిన 2026-2027 కేంద్ర బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. భారతదేశ ఆర్థిక పునాదులను బలోపేతం చేసే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. సంస్కరణల ఆధారిత, యువత - ప్రేరేపిత బ్జడెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానుని తెలిపారు. బడ్జెట్ భారతదేశం ..వికసిత్ భారత్ వైపు ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, నగర ఆర్థిక ప్రాంతాలు, హై-స్పీడ్ రైలు కారిడార్లపై ప్రాధాన్యత ప్రాంతాలు, రంగాల్లో వృద్ధిని పునర్నిర్మిస్తుందని పేర్కొన్నారు. ప్రధాన కేంద్రాలను అనుసంధానించే హై స్పీడ్ రైలు లింక్‌ల అభివృద్ధి ద్వారా.. మౌలిక సదుపాయాల కల్పనతో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తుందని చెప్పారు. అలాగే స్థిరమైన రవాణాను ప్రోత్సహిస్తుందని వివరించారు. ఏపీ కోసం సీఎం నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో అరుదైన భూమి కారిడార్లు, తూర్పు తీర పారిశ్రామిక కారిడార్, మెరుగైన ప్రజా మూలధన వ్యయం, మత్స్యకార అభివృద్ధి, తీరప్రాంత లాజిస్టిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా పెట్టుబడి వృద్ధి, పెద్ద ఎత్తున ఉపాధి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. రాష్ట్రాలకు సాధికారత కల్పించడం, మధ్యతరగతిని బలోపేతం చేయడం ద్వారా స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# రాత్రికి రాత్రే భూంఫట్

సింగరాయ కొండ మండలంలో ఐదేళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకొని అడ్డగో లుగా అసైన్డ్, ప్రభుత్వ, పోరంబోకు, తీరప్రాంత భూములను సైతం వైసీపీ నాయకులు కొల్లగొట్టారు. ఖాళీస్థలం కనిపిస్తే కబ్జా చేశారు. ఈక్రమంలో ప్రభుత్వ భూములకు సైతం నకిలీ పట్టాలు సృష్టించి హస్తగతం చేసుకోవడంలో ఆరితేరిన ముఠా కన్ను సుమారు రూ.5కోట్ల విలువ చేసే భూమిపై పడింది. సింగరాయకొండ పంచాయతీ పరిధి సోమరాజుపల్లి గ్రామ రెవెన్యూలోని బాలయోగినగర్ వద్ద హైవే పక్కన సర్వే నెం.659-3లో 2.74 ఎకరాలు ఉంది. సదరు భూమిలో గత వైసీపీ ప్రభుత్వంలోనే ఆ పార్టీ నాయకులు ప్లాట్లువేసి అమ్మ కాలు ప్రారంభించారు. భూఆక్రమణపై 'ఆంధ్రజ్యోతి'తోపాటు పలు పత్రికల్లో అప్పట్లో వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో అప్పటి రెవెన్యూ అధికారులు అది ప్రభుత్వ భూమి అని, అందులోకి ప్రవేశిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. దీంతో అక్రమార్కులు వెనక్కి తగ్గారు. అయితే ప్రస్తుతం ఓ రెవెన్యూ అధికారిని మంచి చేసుకుని రికార్డుల మాయ చేసినట్లు సమాచారం. సర్వే నెం. 659-3లో 2.74 ఎకరాల ప్రభుత్వ భూమిని 1994లో సింగరాయకొండకు చెందిన కుంచాల విజయ అనే మహిళకు అసైన్డ్ పట్టా కేటాయించినట్లు రికార్డుల్లో నమోదై ఉందని రెవెన్యూ అధికారులు చెప్తున్నారు. అయితే ఈ పట్టాను కొన్నేళ్ల క్రితం ప్రభుత్వ అవసరాల కోసం రద్దు చేసినట్లు సమాచారం. దీంతో ఆ భూమి దాదాపు పదేళ్ల నుంచి ఖాళీగానే ఉంది. అందులో ఎటువంటి పంటలు సైతం సాగు చేయలేదు. జాతీయ రహదారి సమీపంలో ఆవాసాల పక్కనే ఉండటంతో వైసీపీ నాయకుల కన్ను దానిపై పడింది. గతంలో పట్టా ఉన్న మహిళకు కొంత నగదును ఎరవేశారు. ఆమె దగ్గర తాము కొనుగోలు చేసినట్లు అందులోకి ప్రవేశించారు.

**నకిలీ పట్టాలతో ప్లాట్ల అమ్మకం** భూమిని కొనుగోలు చేసినట్లు, అందుకు సంబంధించిన అన్ని పత్రాలు తమ దగ్గర ఉన్నట్లు ప్రజలను వైసీపీ నాయ కులు మభ్యపెట్టారు. అనంతరం లేఅవుట్ వేసి 3 సెంట్ల చొప్పున ఒక ప్లాట్‌గా ఏర్పాటు చేసి అమ్ముకున్నారు. దీనికి సంబంధించి కొనుగోలుదారులకు తమ బినామీల చేత అగ్రిమెంట్ చేయించారు. నకిలీ పట్టాలను సైతం ఇచ్చారు. ఈక్రమంలో వైసీపీ నేతల భూ ఆక్రమణపై పత్రికల్లో వరుసగా కథనాలు వచ్చాయి. దీంతో అప్పటి తహసీల్దార్ అందులో ఆ భూమి ప్రభుత్వ భూమి అని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. దీంతో వైసీపీ నాయకుల దందాకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి.

**చక్రంతిప్పిన గ్రామ రెవెన్యూ అధికారి** గత వైసీపీ ప్రభుత్వంలో భూదోపిడీకి పాల్పడే కొంతమంది వైసీపీ నాయకుల తాయిలాలకు తలొగ్గిన ఒక గ్రామ రెవెన్యూ అధికారి సర్వే నెం.659-3 సంబంధించిన రికార్డును తారుమారు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో అందులో భూమి ప్రభుత్వ భూమేనని తన చేతులతో హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేశారు. ఆ తర్వాత పొరపాటున ప్రభుత్వ భూమి అని అందులో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు అందులో ఓ మహిళకు అసైన్డ్ పట్టా ఉందని ఆమె సాగులో ఉన్నట్లు తప్పుడు నివేదిక ఉన్నతాధికారులకు ఇచ్చారు. తొలుత ప్రభుత్వ భూమి అని బోర్డు ఏర్పాటు చేసి, ఆ తర్వాత సాగులో లేకపోయిన ఉన్నట్లు, పట్టా ఉన్నట్లు ధ్రువీకరణ చేయడంలో పక్కాగా వైసీపీ నేతల తాయిలాలకు తలొగ్గినట్లు తెలుస్తోంది. గ్రామ రెవెన్యూ అధికారితోపాటు గత వైసీపీ ప్రభుత్వంలో పనిచేసిన ఒక తహసీల్దార్, కార్యాలయ సిబ్బంది పాత్ర సైతం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

**20 నెలల తర్వాత రంగప్రవేశం చేసిన వైసీపీ నాయకులు**

వైసీపీ ప్రభుత్వంలో భూమిని కాజేయడానికి ప్రయత్నించి విఫలమైన వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 20నెలల తరువాత ఆ భూమిలోకి రంగప్రవేశం చేశారు. గతంలో వారికి సహకరించిన గ్రామ రెవెన్యూ అధికారి ఇప్పుడు కూడా అక్కడే పనిచేస్తుండటంతో కలిసొచ్చింది. గతంలో ఆయన ఇచ్చిన తప్పుడు నివేదికలు, అసైనీని అడ్డుపెట్టుకొని పదేళ్లకుపైగా సాగులో లేని భూమిలో రాత్రికి రాత్రే మామిడి మొక్కలు వేసి కంచెలు వేశారు. ఆ తరువాత కూడా అందులో పేపర్ లేఅవుట్ మీద ప్లాట్లు విక్రయించడం చర్చనీయాంశంగా మారింది.

**పట్టా ఉన్న మహిళను విచారించిన తహసీల్దార్** అసైన్‌మెంట్ పట్టా ఉన్న మహిళను తహసీల్దార్ ఎన్‌వీబీ.రాజేష్ విచారించారు. విచారణ సమయంలో కూడా మహిళ వద్ద గతంలో ప్రభుత్వం కేటాయించినట్లు ఒర్జినల్ పట్టాను సైతం చూపలేకపోయింది. అంతేకాకుండా సుమారు 10ఏళ్లు భూమి సాగులో లేకపోవడం, గత వైసీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ భూమి రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేయడం ఇవన్నీ కూడా ఈ భూమి ప్రభుత్వ భూమేనని నిర్ధారణ బలపరుస్తున్నాయి.

**ప్రజాప్రయోజనాలకు వినియోగించాలంటున్న స్థానికులు** 659-3 ఉన్న భూమి ఎప్పటి నుంచో ప్రభుత్వ భూమిని, దానిని కొంతమంది వైసీపీ నాయకులు నకిలీపత్రాలతో ఆక్రమించుకుని అమ్మకాలు చేస్తున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ ఉన్నతాధికారులు లోతుగా విచారణ జరిపించి ఆ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ, ప్రజాప్రయోజనాలకు ఉపయోగించాలని కోరుకుంటున్నారు.

# కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి కొత్త అవకాశాలు

2047 వికసిత్ భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం ఆదివారం బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి కొత్త అవకాశాలు వస్తాయని వివరించారు. ఇది ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్ అని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఆదివారం కుప్పంలో సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింతగా దూకుడుగా వెళ్లేందుకు ఈ బ్జడెట్ సహకరించేలా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బ్జడెట్ మరింత సహకరించేలా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్‌ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించిందని... వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బ్జడెట్ ఉందని చెప్పుకొచ్చారు. 2047 వికసిత్ భారత్ డెవలప్‌మెంట్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక మంత్రి బ్యాలెన్స్‌డ్ బ్జడెట్ ప్రవేశపెట్టారని ప్రశంసించారు. ఏఐతో సహా వివిధ టెక్నాలజీలు, నెక్ట్స్ లెవల్ ఆఫ్ రిఫార్మ్స్‌కు వెళ్తుందని పేర్కొన్నారు. రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బ్జడెట్ ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. 'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బ్జడెట్ రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బ్జడెట్ ఉంది. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్ - చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఉపయోగం ఉంది. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్లల్లో కవర్ అవుతాయి. బెంగుళూరు - చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ వల్ల పలమనేరు, చిత్తూరు, తదితర ప్రాంతాలు కవర్ అవుతాయి. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీలోని వివిధ ప్రాంతాలను కవర్ చేస్తాయి. హైదరాబాద్, అమరావతి, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు అన్ని అనుసంధానం అవుతాయి. డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్లో ఏపీ కూడా ఉంది. అత్యంత విలువైన భార ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపకరించే అవకాశం ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఐఎస్‌ఎం 2.0 ద్వారా సెమీ కండక్టర్‌కు రూ.40 వేల కోట్లు పెట్టారు. టెక్స్ టైల్ సెక్టార్‌కు కూడా ఊతమిచ్చారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'మన రాష్ట్రానికి ఈ అంశం చాలా ఉపకరిస్తుంది. పర్యాటకానికి, హాస్పిటాలిటీకి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. మన రాష్ట్రంలో అరకులో టూరిజం పెరగడానికి దోహదం చేస్తుంది. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయి. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారు. భారత్.. డేటా సెంటర్ల హబ్‌గా తయారవుతుంది. విశాఖపట్నానికి గూగుల్‌తో సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయి. పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. లాజిస్టిక్స్ రంగానికి ఏపీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కేంద్ర బ్జడెట్‌లో తొలిసారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి గురించి ప్రస్తావించారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# అంబటి రాంబాబుకు వైద్య పరీక్షలు పూర్తి..

మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో (జీజీహెచ్) వైద్య పరీక్షలు పూర్తయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలతో నిన్న రాత్రి అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఇవాళ ఆయనను ఆసుపత్రికి తరలించారు. పరీక్షల అనంతరం అంబటిని కోర్టులో హాజరుపరచనున్నారు. సీఎంపై వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు అంబటిని అదుపులోకి తీసుకుని నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించిన విషయం తెలిసిందే. అక్కడి నుంచి ఈరోజు ఆయనను గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గుంటూరులో టీడీపీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఓ ఫ్లెక్సీ విషయంలో వివాదం చెలరేగింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేసిన అంబటి.. సీఎం చంద్రబాబును ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆయన ఇంటిపై దాడి జరిగిందన్న వార్తలు కూడా వెలువడ్డాయి. ఈ ఘటన ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యేనని వైసీపీ నేతలు ఆరోపిస్తుండగా, అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని టీడీపీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## కొత్తూరు సుబ్బరాయునికి 60 వేల వస్తువులు విరాళం..!

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**



**ఎస్.కొత్తూరు. నంది పత్రిక.** ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసి యున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానమునకు 60 వేలు గల వస్తువులు భక్తులు ఆదివారం విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. కోవెలకుంట్ల పట్టణము కు చెందిన వాసగిరి నిఖిలేశ్వర్ సతీమణి వాసగిరి లక్ష్మీ చందన లు దేవస్థానమునకు శానిటేషన్ నిమిత్తం హై ప్రెజర్ వాష్ మిషన్ మరియు 40 వార్ట్స్ ఆమ్ప్లిఫైర్ ( మైక్ సెట్ ) 60 వేలు విలువగల వస్తువులు సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో పూజలు నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగన్ ఆరోపణలకు లెక్కలతో సహా కౌంటర్ ఇచ్చిన ఎంపీ శ్రీభరత్

గీతం విద్యాసంస్థల భూములకు సంబంధించి వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ నిన్న చేసిన ఆరోపణలపై విశాఖపట్నం టీడీపీ ఎంపీ ఎం. శ్రీభరత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వాస్తవాలను వక్రీకరించి జగన్, ఆయన పార్టీ నేతలు, మీడియా సంస్థలు గీతంపైనా, తనపైనా విషం కక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మాజీ ముఖ్యమంత్రి అయి ఉండి ఇలాంటి నిరాధారమైన, రెచ్చగొట్టే ప్రకటనలు చేయడం విచారకరమని పేర్కొంటూ, వాస్తవాలతో సహా జగన్‌కు బహిరంగ లేఖ ద్వారా గట్టి సమాధానం ఇచ్చారు. ఆరోపణ 1: రూ.5000 కోట్ల విలువైన భూమి ప్రస్తుతం గీతానికి కేటాయించాలని ప్రతిపాదించిన 54.79 ఎకరాల భూమి విలువ రూ.5000 కోట్లు ఉంటుందని వైసీపీ చేస్తున్న ఆరోపణను శ్రీభరత్ ఖండించారు. దీనిపై ఆయన లెక్కలతో సహా వివరణ ఇచ్చారు. "గీతం రుషికొండ క్యాంపస్‌ను ఆనుకుని ఉన్న రాజీవ్ స్వగృహ హౌసింగ్ స్థలంలో 35 ఎకరాలు ఉండేది. మీ వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఆ భూమిని నివాసయోగ్యం నుంచి మిశ్రమ వినియోగానికి మార్చారు.

# పనిచేసే వారికి పట్టం.. మారకుంటే నమస్కారం..

ఎన్ని సంక్షోభాలు ఎదురైనా టీడీపీ నిలదొక్కుకోగలిగిందని, అందుకే ప్రజలు చరిత్రలో ఎన్నడూ లేనంతటి మెజారిటీని కూటమికి కట్టబెట్టారని చంద్రబాబు అన్నారు. వైసీపీ కనీసం ప్రతిపక్ష హోదాకు దరిదాపుల్లోకి కూడా రాలేకపోయిందని, ప్రజలతో మమేకమైతేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. "నా రాజకీయ జీవితం 2028 నాటికి 50 ఏళ్లకు చేరుకుంటుంది. ప్రజల భవిష్యత్, వారి సంక్షేమం కోసమే నా ప్రతి ఆలోచన ఉంటుంది" అని తెలిపారు. కుప్పం నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడుతూ, ఒకే సీజన్‌లో హంద్రీ-నీవా ద్వారా కృష్ణా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, లేదంటే ఈ ప్రాంతం తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొనేదని గుర్తుచేశారు. "రాయలసీమను రతనాల సీమ చేస్తామని చెప్పాం.. చేసి చూపించాం. దేశంలోనే ఉద్యాన ఉత్పత్తుల్లో రాయలసీమ అగ్రస్థానంలో ఉంది. దీనిని మరింత అభివృద్ధి చేస్తాం" అని హామీ ఇచ్చారు. అమరావతి వంటి నగరాలు దేశానికి అవసరమని ఆర్థిక సర్వే కూడా చెప్పిందని గుర్తుచేశారు. తన పాలనా శైలిని వివరిస్తూ, "నేను నిర్మొహమాటంగా మాట్లాడతా, వాస్తవాలు చెబుతా. తప్పులు సరిచేసుకోమని సూచిస్తా. అప్పటికీ పనితీరు మార్చుకోకపోతే నమస్కారం పెట్టి పక్కన పెడతాను" అని గట్టిగా హెచ్చరించారు. ప్రతి వారం ఎమ్మెల్యేల పనితీరును సమీక్షిస్తున్నానని, కార్యకర్తలకు, తనకు మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా టెక్నాలజీని వినియోగిస్తున్నామని చెప్పారు. కూటమిలోని మిత్రపక్షాలతో కలిసి పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. కుప్పంలోని 150 చెరువులను నింపినందుకు సీఎంకు కృతజ్ఞతలు తెలిపి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ సాధించాలని కోరారు.

# బడ్జెట్ దెబ్బ... కుప్పకూలిన స్టాక్ మార్కెట్లు

ఈ అమ్మకాలకు ప్రధాన కారణమైంది. ఫ్యూచర్స్ ట్రేడ్స్‌పై పన్నును 0.02 శాతం నుంచి 0.05 శాతానికి, ఆప్షన్స్ ప్రీమియంపై పన్నును 0.1 శాతం నుంచి 0.15 శాతానికి పెంచారు. ఈ నిర్ణయంతో ట్రేడింగ్, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో అమ్మకాలు వెల్లువెత్తాయి. మార్కెట్‌లోని భయాలకు అద్దం పట్టే ఇండియా ఎ×శ సూచీ దాదాపు 12 శాతం ఎగబాకింది. ఈ నష్టాలు కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాలేదు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు కూడా 2 శాతం పైగా నష్టపోయాయి. ఐటీ రంగం మినహా అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ షేర్లు అత్యధికంగా 6% పతనమవగా, మెటల్ షేర్లు 4 శాతం నష్టపోయాయి. భారత్ ఎలక్ట్రానిక్స్, హిందాల్కో, ఓఎన్‌జీసీ వంటి షేర్లు 6 శాతం వరకు నష్టపోగా, ప్రతికూల మార్కెట్‌లోనూ విప్రో, టీసీఎస్ వంటి ఐటీ స్టాక్స్ 2% లాభపడి కాస్త ఊరటనిచ్చాయి.

# కేంద్ర బడ్జెట్‌పై విపక్షాల ఫైర్..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై విపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డాయి. దేశం ఎదుర్కొంటున్న వాస్తవ ఆర్థిక, సామాజిక సవాళ్లను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. నిరుద్యోగం, తయారీ రంగం క్షీణత, రైతుల కష్టాలు వంటి కీలక సమస్యలను పరిష్కరించడంలో ఈ బడ్జెట్ ఘోరంగా విఫలమైందని ఆయన ఆదివారం విమర్శించారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా రాహుల్ గాంధీ స్పందించారు. "ఉద్యోగాలు లేని యువత, పడిపోతున్న తయారీ రంగం, దేశం నుంచి తరలిపోతున్న పెట్టుబడులు, కుప్పకూలుతున్న కుటుంబ పొదుపు, రైతుల కష్టాలు, పొంచివున్న ప్రపంచ ఆర్థిక సంక్షోభాలు... వీటన్నింటినీ బడ్జెట్ పట్టించుకోలేదు. దిద్దుబాటు చర్యలకు నిరాకరిస్తున్న ఈ బడ్జెట్, భారతదేశ వాస్తవ సంక్షోభాల పట్ల గుడ్డిగా వ్యవహరిస్తోంది" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. రాహుల్‌తో పాటు ఇతర విపక్ష నేతలు కూడా బడ్జెట్‌పై పెదవివిరిచారు. వృద్ధిని పునరుద్ధరించడానికి, ఉపాధి కల్పించడానికి ఇందులో సరైన సంస్కరణలు లేవని విమర్శించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ మరో అడుగు ముందుకేసి, స్టాక్ మార్కెట్ పతనానికి బడ్జెట్టే కారణమని ఆరోపించారు. "బీజేపీ బడ్జెట్ ఫలితం ఇదిగో.. షేర్ మార్కెట్ భారీగా కుప్పకూలింది. ఆదివారం మార్కెట్ తెరుస్తారా లేదా అన్నది ప్రశ్న కాదు, అది ఇంకా ఎంత పడిపోతుందన్నదే అసలు ప్రశ్న అని మేము ముందే చెప్పాం" అని ఆయన అన్నారు. ఈ బడ్జెట్ కేవలం 5 శాతం మంది ప్రజల కోసమేనని, కమీషన్లు దక్కించుకోవడానికి, బీజేపీ సొంత వ్యక్తులకు ప్రయోజనం చేకూర్చడానికే దీన్ని రూపొందించారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. "ఇది బీజేపీ తరహా అవినీతికి కంటికి కనిపించని లెక్కల చిట్టా" అని అఖిలేష్ అభివర్ణించారు. అనియంత్రితంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం సమయంలో పన్ను ఉపశమనం కల్పించకపోవడం 'పన్ను దోపిడీ' కిందకే వస్తుందని ఆయన విమర్శించారు. సంపన్నులకు వ్యాపారం, ప్రయాణాల కోసం పదుల రకాల మినహాయింపులు ఇచ్చి, నిరుద్యోగులకు మాత్రం 'ఆశల ఖాళీ పళ్లెం' చూపించారని ఎద్దేవా చేశారు. ఈ బడ్జెట్ వల్ల మధ్యతరగతి ప్రజలు పూర్తిగా మోసపోయినట్లు భావిస్తున్నారని, పేదలు మరింతగా కుంగిపోతున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులు టెలిస్కోప్‌తో వెతికినా తమ కోసం ఇందులో ఏమీ కనిపించలేదని, ఇది తీవ్ర నిరాశాజనకమైన, దారుణమైన బడ్జెట్ అని అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యానించారు. బడ్జెట్‌పై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇది విజన్, మిషన్, దిశానిర్దేశం లేని బడ్జెట్ అని, పూర్తిగా అబద్ధాలతో నిండి ఉందని ఆమె అభివర్ణించారు. ఢిల్లీ పర్యటనకు బయలుదేరే ముందు కోల్‌కతా విమానాశ్రయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ బడ్జెట్ ద్వారా కేంద్రం దేశ ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేస్తోందని ఆరోపించారు. "ఈ బడ్జెట్‌కు ఎలాంటి లక్ష్యం లేదు. ఇది పూర్తిగా పేదలు, మహిళలు, రైతులు, యువత, సామాన్యులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు వ్యతిరేకమైనది. విద్యా రంగానికి కేటాయింపులు లేవు. విద్యా సబ్సిడీ, సామాజిక భద్రతా సబ్సిడీ, ఎరువుల సబ్సిడీలను తగ్గించారు. ఇది పూర్తిగా అబద్ధాల కుప్ప" అని మమత తీవ్రంగా విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌కు కేంద్రం ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆమె ఆరోపించారు. "మా రాష్ట్రానికి నిధులు ఇవ్వలేదు. జీఎస్టీ రూపంలో మా డబ్బును వారే తీసుకెళ్లి, తిరిగి మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెబుతున్నారు. ప్రభుత్వాన్ని నడిపే నైతిక హక్కు వారికి లేదు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు

# సిట్ విచారణకు ముందు కేసీఆర్ భావోద్వేగం!

ఈ విచారణ షురూ అయింది. విచారణకు ముందు మధ్యాహ్న భోజన సమయంలో కేసీఆర్ తీవ్ర భావోద్వేగానికి లోనైనట్లు తెలిసింది.తెలంగాణ సాధనకు వ్యూహరచన చేసిన గదిలోనే ఇప్పుడు విచారణ ఎదుర్కోవాల్సి రావడం తనను తీవ్రంగా బాధిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "స్వరాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. కీలక చర్చలు జరిపాను. అలాంటి చోట ఈ పరిస్థితి వస్తుందని ఊహించలేదు" అని కేసీఆర్ వ్యాఖ్యానించినట్టు సమాచారం. విచారణ నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. నందినగర్ పరిసరాల్లో భారీ బందోబస్తు మోహరించారు. విచారణ ప్రారంభం కాగానే మాజీ మంత్రి హరీష్ రావుతో పాటు ఇతర నేతలను బయటకు పంపించారు. నిబంధనల ప్రకారం కేసీఆర్ తరఫున న్యాయవాదులను లోపలికి అనుమతించేందుకు సిట్ అధికారులు నిరాకరించారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ నుంచి ఉదయం నందినగర్‌కు చేరుకున్న కేసీఆర్, మధ్యాహ్నం నుంచి విచారణలో పాల్గొన్నారు. ఈ కేసు విచారణ తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# బడ్జెట్ లో ఎన్నారైలకు శుభవార్త చెప్పిన నిర్మల

ఈ కొత్త నిబంధనల ప్రకారం, ఒక కంపెనీలో ప్రవాస భారతీయుల (ా=ా×ం) వ్యక్తిగత పెట్టుబడి పరిమితిని 5 శాతం నుంచి 10 శాతానికి పెంచారు. అదేవిధంగా, ఒక కంపెనీలో ప్రవాస భారతీయులందరి మొత్తం పెట్టుబడి పరిమితిని 10 శాతం నుంచి 24 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. పోర్ట్‌ఫోలియో మార్గం ద్వారా భారత ఈక్విటీలలో పెట్టుబడులు పెట్టేందుకు ఈ నిర్ణయం వీలు కల్పిస్తుంది.

# ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్‌లో అన్యాయం

### మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి
### విభజన హామీలు, కీలక ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుల్లేవు
### రైతులు, యువత, మధ్యతరగతికి నిరాశ కలిగించిన కేంద్ర బడ్జెట్



**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 01 ( నంది పత్రిక):** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తొమ్మిదవసారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. గత బడ్జెట్‌లోనూ, ఈ బడ్జెట్‌లోనూ ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి విమర్శించారు.ఎన్‌డీఏలో కీలక భాగస్వామిగా ఉన్న తెలుగుదేశం పార్టీ సహకారంతో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు సాధించడంలో చంద్రబాబు విఫలమయ్యారని అన్నారు. అమరావతి, పోలవరం, విభజన హామీలకు సంబంధించిన ప్రత్యేక నిధులు ఈ బడ్జెట్‌లో కేటాయించకపోవడం అన్యాయమన్నారు. యువత, రైతులు, మధ్యతరగతికి నిరాశ కడప స్టీల్ ప్లాంట్‌కు గానీ, రాష్ట్రంలో కొత్త రైల్వే లైన్లు లేదా కొత్త రైళ్లకు గానీ ఎలాంటి కేటాయింపులు లేవని తెలిపారు. భాకరాపేట నుంచి గిద్దలూరు వరకు రైల్వే లైన్ ఏర్పాటు కోసం సర్వే జరిగినప్పటికీ నిధులు మాత్రం కేటాయించలేదని చెప్పారు.ఈ బడ్జెట్‌పై ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎంతో ఆశలు పెట్టుకున్నారని, కానీ పూర్తిగా నిరాశకు గురయ్యారని అన్నారు. మేధావులు, యువత, ప్రజలు అందరూ ఈ బడ్జెట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. వ్యవసాయ రంగానికి గణనీయమైన మేలు జరగలేదని, టూరిజం, మెడికల్ రంగాలకు కొంత మేర పెంపు జరిగిందని, ఫార్మా రంగానికి స్వల్ప ఊపు ఇచ్చారని చెప్పారు. రక్షణ రంగానికి మాత్రం భారీగా బడ్జెట్ పెంచారని విమర్శించారు. ఎన్నారైలకు ప్రోత్సాహకంగా పన్ను శాతం 5 నుంచి 10 శాతానికి పెంచారని, నిత్యావసర వస్తువుల ధరలు తగ్గేలా ఎలాంటి చర్యలు లేవని అన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించకపోవడం సామాన్య ప్రజలపై భారం పెంచుతోందని పేర్కొన్నారు. మధ్యతరగతి ప్రజలకు ఈ బడ్జెట్‌లో ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదని పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

# వైసీపీ నేత అంబటి రాంబాబు సీఎం చంద్రబాబుకు బహిరంగ క్షమాపణ చెప్పాలి..

### బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి డిమాండ్



**బద్వేల్, ఫిబ్రవరి 01 ( నంది పత్రిక ):** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత, అసభ్య వ్యాఖ్యాలను బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి తీవ్రంగా ఖండించారు. గతంలో మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తి స్థాయిని పూర్తిగా మరచి,సభ్య సమాజం తలదించుకునేలా రాష్ట్ర ముఖ్యమంత్రిని బూతులు తిట్టడం అత్యంత బాధాకరమన్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ విభేదాలు సహజమేనని, అలాగని వ్యక్తిగత దూషణలకు వెళ్లడం రాజకీయ సంస్కృతికి మచ్చగా మారుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు దిగజారుడు వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు. వైకాపా నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే ధైర్యం లేక దృష్టి మళ్లించేందుకే ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, నీచ రాజకీయాలు చేసే వారికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అంబటి రాంబాబు తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని ముఖ్యమంత్రికి, రాష్ట్ర ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రిని అవమానపరిచే వ్యాఖ్యలు సహించేది లేదు

### - ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ రంతు



**కలసపాడు, ఫిబ్రవరి 01 (నంది పత్రిక):** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ సాధనకారి రంతు తెలిపారు. ప్రజల మన్ననలు పొందిన నాయకుడిపై వ్యక్తిగత దూషణలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని ఆయన అన్నారు.రాజకీయాల్లో విమర్శలు నిర్మాణాత్మకంగా ఉండాలని, వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం తగదని స్పష్టం చేశారు. గతంలో కూడా అసెంబ్లీ వేదికగా చంద్రబాబు కుటుంబాన్ని అవమానించిన చరిత్ర అంబటి రాంబాబుదేనని గుర్తుచేశారు.వైసీపీ చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం అత్యంత హేయమని సాధనకారి రంతు మండిపడ్డారు. ప్రజలు ఇప్పటికే అలాంటి వైఖరికి గట్టి తీర్పు ఇచ్చారని, అయినా మార్పు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. ముఖ్యమంత్రి పై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో పరస్పర గౌరవం, విలువలు పాటించాలని

# నాణ్యత, భద్రతా ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలి





### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### కడప ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన పనుల పురోగతి పరిశీలన

**కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 నంది పత్రిక:** పర్యావరణానికి ఎలాంటి అంతరాయం లేకుండా, నిబంధనలకు లోబడి.. అన్ని రకాల భద్రతా ప్రమాణాలను పాటిస్తూ కడప ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనులను పూర్తిచేయాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఎయిర్ పోర్ట్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం కడప ఎయిర్ పోర్ట్ ప్రాంగణంలో నూతన టర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి.. ఎయిర్ పోర్ట్ డైరెక్టర్ సుజిత్ కుమార్ పోదర్ తోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం పౌర విమానయాన సేవారంగంలో ప్రయాణీకుల అనుభవాలు, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని.. భారతీయ విమానాశ్రయాలను ఉన్నత ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయికి దీటుగా నూతన టెర్మినల్ భవన నిర్మాణాలను పటిష్టంగా చేపట్టాలన్నారు. ఎయిర్ పోర్టు పరిసరాల్లో ఎలాంటి అనధికారిక చర్యలు కానీ, భద్రతకు భంగం వాటిల్లే సంఘటనలు కానీ, నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే చర్యలు కానీ చోటు చేసుకోకుండా రెవెన్యూ, పోలీసు శాఖల సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నూతన డొమెస్టిక్ టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో, భద్రతా ప్రమాణాలతో నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. ఎయిర్ పోర్ట్ నూతన టర్మినల్ భవన నిర్మాణ పనుల్లో భాగంగా.. పర్యావరణానికి ఎలాంటి అంతరాయం కలగకుండా ఏరో డ్రమ్ నిర్మాణ పనులను చేపట్టేందుకు సంబందిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, రెవెన్యూ, ప్రోటోకాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ రేణుక ఎల్లమ్మ వారికి మాఘమాస పూర్ణిమ పూజలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి






**నంద్యాల ప్రతినిధి ఫిబ్రవరి 01 (నంది పత్రిక):-** డోన్ మండలం ఉడుములపాడు గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి మాఘమాస పూర్ణిమ పూజలు వైభవంగా నిర్వహించారు.పండితులు,ఆలయ పూజారులు కేఈ శేషయ్య గౌడ్,ప్రసాద్, కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారికి అభిషేకార్చనలు,హారతి పూజలు వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి కాయ కర్పూరాలు సమర్పించారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు,అన్నప్రసాద వితరణ చేశారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.



# ఆళ్లగడ్డలో నరసింహుని పారువేట... ఆధ్యాత్మిక వాతావరణం



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 1 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణంలోని పలు వీధులలో అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పారువేట పల్లకి పర్యటన కొనసాగుతున్నది. ఆదివారం స్థానిక సత్రం వీధి, అమ్మవారి శాల వీధిలోని డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి తోట తదితర వీధులలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట పల్లకికి భక్తులు టెంకాయలు, కర్పూరం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**హాస్పిటల్ ఎండి ప్రత్యేక పూజలు..** డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి తోట తెలుపు వద్ద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్డాక్టర్ సారెడ్డి నరసింహారెడ్డి, ఆయన సతీమణి డాక్టర్ శివ నాగేశ్వరమ్మ , ప్రముఖ ఆర్తో వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మిరెడ్డి, కంటి వైద్య నిపుణురాలు డాక్టర్ చంద్రిక, వారి కుటుంబ సభ్యులు స్వామివారి పల్లకి రాగానే ఎదుగేగి వెళ్లి పల్లకికి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారి గోత్రనామాలతో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయనను ఘనంగా ఆశీర్వదించారు. భక్తులకు అన్నదానం.. డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి తెలుపు వద్ద ఆనవాయితీ ప్రకారం వందలాది మంది భక్తులకు డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు శ్రీవారి అన్న ప్రసాదాలను పంపిణీ చేశారు. హాస్పిటల్ ఎండి డాక్టర్ నరసింహారెడ్డి కుటుంబ సభ్యులు స్వయంగా భక్తులకు అన్న ప్రసాదాలను వడ్డించారు. శ్రీ స్వామి వారి రాకతో ఆళ్లగడ్డలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.



# 2వ తేదీన ఏలూరు కలెక్టరేట్ లో పి జి ఆర్ ఎస్ రద్దు

**ఏలూరు చీఫ్ బ్యూరో, నంది పత్రిక ఫిబ్రవరి, 1 :** ఏలూరులో ఈనెల 2వ తేదీ గంగానమ్మ జాతర ముగింపులో అమ్మవారిని సాగనంపే కార్యక్రమం సందర్భంగా ఏలూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ మరియు వాహనాల రాకపోకలపై ట్రాఫిక్ ఆంక్షలు, ట్రాఫిక్ మళ్లింపులు, తదితర కారణాల దృష్ట్యా ఈనెల 2వ తేదీ సోమవారం ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్) కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు గమనించాల్సిందిగా ఆయన కోరారు.

# మడివాల మాచిదేవ దేవాలయం నిర్మాణానికి తమ వంతు సహాకరిస్తాం...



**మంత్రాలయంలో వైభవంగా మడివాలు మాచిదేవ జయంతి వేడుకలు**

**వేడుకలకు హాజరైన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి వైఎస్సార్సీపీ నేత వై.ధరణి ధర్ రెడ్డి**

**మంత్రాలయం:** మడివాల మాచిదేవ దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి వైఎస్సార్సీపీ నేత వై. ధరణీ ధర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెనక భాగంలోని దేవాలయంలో రజకుల సంఘం అధ్వర్యంలో మడివాల మాచిదేవ జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి వైఎస్సార్సీపీ నేత వై. ధరణీ ధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వీరికి రజకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మడివాల మాచిదేవ విగ్రహాంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రజకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని అంతే కాకుండా వారి దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. మడివాల మాచిదేవ ఉరేగింపు రథంను వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దగ్గర ఉన్న మడివాల మాచిదేవ గుడి నుండి ప్రత్యేక వాహనంలో మడివాలమాచిదేవ చిత్రపటాన్ని ఉంచి ప్రత్యేక పూజలు చేసి ,మహిళలు కలశాల మధ్య, భాజా భజంత్రీల మధ్య , యువకుల కోలాటాల రాఘవేంద్ర కూడలి మీదుగా ఆంజనేయ స్వామి దేవాలయం వరకు ఊరేగింపు వెళ్లారు.తిరిగి మడివాల మాచిదేవ గుడికి తీసుకువచ్చి పూజలు చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి, ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, రిటైర్డ్ తహసీల్దార్ వర్మ సార్, సోమిరెడ్డి, వీకేసి రఘు, శివ , రజకుల సంఘం సభ్యులు రమేష్ , రాము , పోస్టు భీమయ్య , కుమార్ తదితరులు ఉన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 2 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్. మౌర్య తెలియజేశారు.

# ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలి.. మాజీ ఎమ్మెల్యే కాటసాని

**రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయి**

**మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి అమానుషం... కాటసాని**




**బనగానపల్లె ఫిబ్రవరి 1 నంది పత్రిక** రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని రాష్ట్ర గవర్నర్ జోక్యం కల్పించుకొని రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించేలా కేంద్రానికి సిఫార్సు చేయాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. ఆదివారము ఆయన స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపుతప్పాయని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు విచ్చలవిడిగా వైసిపి నేతలపై దాడులకు పాల్పడుతున్నారని ఇది ఎంత మాత్రమూ సహించరాని దని అన్నారు.

**మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి అమానుషం** తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో ఎ టువంటి కల్తీ నెయ్యి వాడలేదని సిబిఐ కోర్టుకు తెలిపినప్పటికీ ఆ విషయాన్ని తెలుగుదేశం పార్టీ జీర్ణించుకోలేక వైసీపీ నాయకుల పై దాడులకు తెగబడుతున్నారని ఈ పరిస్థితుల్లో శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పయని రాష్ట్రం లో రాష్ట్రపతి పాలన విధించడం ద్వారా రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని తెలిపారు. వైసిపి నాయకులపై ఈ దాడులు ఇదేవిధంగా కొనసాగితే వాటిని ఎదుర్కొనేందుకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపట్టాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అవుకు మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రచార కార్యదర్శి, సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి అంబటి రవికుమార్ రెడ్డి, జిల్లా వైఎస్ఆర్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్వి సుధాకర్ రెడ్డి, యాగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోటా బుచ్చిరెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘటాటోపం గురించి మీకు తెలుసా..?





తిరుమల మాడవీధులలో స్వామివారి ఊరేగింపు సమయంలో చివరిగా ఒక గొడుగు లేదా గుడారం లాంటి దానిని పరిచారికలు మోసుకు వెళ్లడం మనం చూస్తూనే ఉంటాము. దీనినే "ఘటాటోపం" అంటారు. "ఘట" అంటే శరీరం లేదా ఆకారం, "ఆటోపం" అంటే రక్షణ లేదా ఆడంబరం అని కూడా అర్థాలు ఉన్నాయి. స్వామివారి విగ్రహానికి (ఉత్సవ మూర్తికి) ఎటువంటి ప్రకృతి విపత్తుల వల్ల ఇబ్బంది కలగకుండా చుట్టూ రక్షణ కవచంలా ఉండేది కాబట్టి దీనికి ఈ పేరు వచ్చింది. 1000 ఏళ్ల క్రితం శ్రీ రామానుజాచార్యుల వారు తిరుమల ఆలయ నిర్వహణలో అనేక సంస్కరణలు తెచ్చారు. ఏ ఆటంకం వచ్చినా స్వామి సేవ ఆగకూడదు అనే నియమాన్ని అప్పుడే బలంగా నాటారు. అందులో భాగంగానే వర్షం నుండి రక్షణ కల్పించే ఏర్పాట్లు వచ్చాయని చెబుతారు. అకస్మాత్తుగా వర్షం వస్తే స్వామివారి వాహనానికి ఇది రక్షణ కల్పిస్తుంది. తిరుమల ఆగమ శాస్త్రాల ప్రకారం, బ్రహ్మోత్సవాల్లో లేదా నిత్యోత్సవాల్లో స్వామివారు ఒక్కసారి ఆలయం నుండి మాడ వీధుల్లోకి వస్తే, ఊరేగింపు పూర్తి కాకుండా మధ్యలో ఆగకూడదు. "ప్రకృతి వైపరీత్యాలు దైవ కార్యాన్ని ఆపలేవు" అనే నియమానికి ఇది నిదర్శనం. వర్షం వచ్చినా సరే, వాహన సేవ ఆగదు. అందుకే ఈ ఘటాటోపం కింద స్వామివారిని, వాహనాన్ని (గరుడ, శేష వాహనాలు మొదలైనవి) సురక్షితంగా ఆలయం వరకు చేర్చుతారు. దీనిని మోయడం చాలా కష్టమైన పని. తిరుమలలో బలమైన ఈదురు గాలులు వీస్తున్నప్పుడు, ఈ పెద్ద గుడారాన్ని బ్యాలెన్స్ చేస్తూ, వాహనంతో సమానంగా నడవడం అనేది ఆ పరిచారకుల నైపుణ్యానికి, భక్తికి నిదర్శనం. కొన్ని దశాబ్దాల క్రితం తోలు పొరలను వాడేవారని చరిత్ర చెబుతోంది. ఇప్పుడు పైన వాటర్ ప్రూఫ్ కాన్వాస్, లోపలి భాగంలో ఎరుపు, పసుపు లేదా బంగారు రంగు వెల్వెట్ వస్త్రం ఉంటుంది. ఇది కేవలం రక్షణకే కాకుండా, స్వామివారి వైభవాన్ని పెంచే అలంకార ప్రాయంగా కూడా కనిపిస్తుంది. ఇది సాధారణంగా ఒక పెద్ద గుడారం (టెంట్) లాగా ఉండి, నాలుగు వైపులా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది దీనిని మోస్తారు. కేవలం వర్షమే కాకుండా, ఊరేగింపులో అకస్మాత్తుగా ఏదైనా అవాంతరం జరిగినా లేదా భద్రతా పరమైన ఇబ్బందులు తలెత్తినా స్వామివారిని సురక్షితంగా ఉంచడానికి కూడా ఈ ఘటాటోపాన్ని ఒక రక్షణ కవచంలా ఉపయోగిస్తారు. ఘటాటోపాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) వారి పరిధిలోని ప్రత్యేక దర్జీ విభాగం తయారు చేస్తుంది. ఆలయ అవసరాలకు అనుగుణంగా, వానను తట్టుకునేలా అత్యంత దృఢమైన వాటర్‌ప్రూఫ్ మెటీరియల్‌తో దీనిని కుడతారు. దీనిని భద్రపరచడం, మరమ్మతులు చేయడం మరియు వాహన సేవా సమయానికి సిద్ధం చేయడం వంటి బాధ్యతలు 'వాహన బేరర్లు' లేదా ఆలయ సిబ్బంది చూసుకుంటారు. "చివరగా, ఘటాటోపం అనేది కేవలం ఒక వస్తువు మాత్రమే కాదు, అది తిరుమల ఆలయ పద్ధతుల్లోని దూరదృష్టికి నిదర్శనం. 'భగవంతుడి కైంకర్యానికి ప్రకృతి కూడా అడ్డుకాకూడదు' అనే సంకల్పానికి ఇది ఒక సజీవ సాక్ష్యం. ఎంతో కష్టమైనా, గాలి వానలను తట్టుకుంటూ దీనిని మోసే సిబ్బంది సేవలు కూడా వెలకట్టలేనివి."

**సేకరణ- పి.వి. సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)**

# తారు రోడ్డుకు గుంతలు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 1 :** అధికారుల అలసత్వం నిఘా లోపంతో పాటు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా తారు రోడ్డుకు గుంతలు ఏర్పడుతున్నాయి. కోట్లు ఖర్చు చేసిన తారు రోడ్డుకు గుంతలు పడటం ఏమిటని గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొరటమద్ది నుండి బండి ఆత్మకూరు వరకు వయా ఎర్రగుంట్ల గ్రామం మీదుగా రోడ్డు వేసేందుకు గాను ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన క్రింద గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖ 370.20 లక్షల రూపాయల నిధులను కేటాయించారు. ఆరు పాయింట్ 50 కిలోమీటర్ల వరకు రహదారి పొడవునా తారు రోడ్డు వేయాలని అంచనా. 2024 మార్చి 12వ తేదీ తారు రోడ్డు పనులు ప్రారంభం కాగా 2025 మార్చి 11 నాటికి తారు రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. తారు రోడ్డు పూర్తయిన రెండు నెలలకే గుంతలు ఏర్పడ్డాయి. ఈ విషయం పత్రికలలో రావడంతో అధికారులు హడావిడిగా తారు రోడ్డు గుంతలను పూడ్చే పనులను చేపట్టారు. తిరిగి గత కొన్ని రోజుల నుండి తారు రోడ్డుపై మళ్లీ గుంతలు ఏర్పడడంతో బండి ఆత్మకూరు ఎర్రగుంట్ల గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తారు రోడ్డుపై అక్కడక్కడ చీలికలు కూడా ఏర్పడుతున్నాయని, రోడ్డు సక్రమంగా వేయకపోవడం వలన ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

# పాదయాత్రతో మంత్రాలయం చేరుకున్న కర్ణాటక భక్తులు

**మంత్రాలయం ,న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు ఆదివారం పాదయాత్ర తో చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా సింధనూర్ తాలూకా లోని తెక్కలకోటకు చెందిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 7 వందల మంది భక్తులు శుక్రవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి 120 కిలోమీటర్ల దూరం నుంచి మహిళలు చిన్నారుల కలిసి పాదయాత్ర చేపట్టిన వారు ఆదివారం సాయంత్రం 6 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పుట్టస్వామి మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా పాదయాత్ర చేస్తూ మంత్రాలయం వస్తున్నట్లు తెలిపారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళవారం హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆశిస్సులు పొందారు.

# దళితనేత హత్య అమానుషం

**హత్య చేసిన వారిని ఎన్కౌంటర్ చేయాలి**

**రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు బందెల ఓబులేసు**



**కోయిలకుంట్ల ఫిబ్రవరి 1నందిపత్రిక** దళిత నేత టీఎం రమేష్ హత్య అత్యంత అమానుషమని ఆయనను కిరాతకంగా చంపిన దుండగులను ఎన్కౌంటర్ చేయాలని రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బందెల ఓబులేసు ఆదివారం మాట్లాడుతూ కర్నూలు జిల్లా తుగ్గలి, మండలం లో బొందిమడుగు లో ఏపీ ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర నేత టీఎం రమేష్ అన్న ను అత్యంత కిరతకంగా చంపిన దుండగుల ను ఎన్కౌంటర్ చేయాలనీ అదే విధంగా ఆయన కుటుంబానికి 5కోట్ల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందజేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దళితుల కు అండదండలు గా వున్ననాయకులను ఇలా అన్యాయంగా చంపివేస్తే ఇక సామాన్యులు అయిన బడుగు బలహీన వర్గాల ప్రజలు ఏమై పోవాలని అయన ఆవేదన వ్యక్తం చేశారు.లి అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక ఎక్కడ పడితే అక్కడ దళితుల మీద దాడులు అత్యాచారాలు చాలా ఎక్కువ అయ్యాయని ఆయన ఆరోపించారు ఎన్నో ఏండ్లు గా ఎస్సీ ఎస్టీ ల అభ్యున్నతికి వారి కోసం పోరాటం చేస్తూ, దళిత సంఘాలు నేతలందరు ఇలా ప్రత్యర్థి వర్గాల ఆవేశానికి వారి ఆర్థిక రాజకీయ అండదండలు కు బలవుతుంటే ఇక ప్రజాస్వామ్యం లో సామాన్యులు ధైర్యం తో బ్రతికేది ఎలా అని ఆయన ప్రశ్నించారు.పాలకుల నుండి అధికారులు దాక అందరికి తలోగ్గే జీవించాల్సిన పరిస్థితి మల్లి మొదలైంది అని ఆయన అన్నారు. ఇందుకే మా బడుగు బలహీన వర్గాలు దళితులు అంతా కలసి ఓట్లు వేసి గెలిపించుకొని, చివరికి మమ్మల్నే చంపే దుస్థికి దిగజారిగిన పరిస్థితి ఇప్పుడు ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా బడుగు బలహీన వర్గాల ప్రజలు దళిత జాతి బిడ్డలు అందరు రాజకీయ పార్టీలు ను పక్కన పెట్టి, టీఎం రమేష్ అన్న కుటుంబము కోసం పోరాడాలని కోరారు-. లిముఖ్యంగా ఆయన ను చంపిన కిరాతకుల్ని నడి రోడ్డు పైన ఎన్కౌంటర్ చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు దళిత సంఘాల నాయకులు అందరు ఏకమై సంఘటింతంగా పోరాడాలని ఆయన అందరిని కోరారు

# ఆర్ఎం చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఆర్టిసి డ్రైవర్ ఎం. విజయుడు



**జూపాడు బంగ్లా :ఫిబ్రవరి: 1: (నంది పత్రిక)** ఆర్టీసీ ప్రమాద రహిత డ్రైవర్ నందికొట్కూరు డిపోకు చెందిన ఎం. విజయుడు 33 సంవత్సరాల సర్వీస్ లో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలను సురక్షితంగా కాపాడే విధముగా డ్రైవింగ్ చేసినందుకు నంద్యాల జిల్లా ఆర్ఎం రజియా సుల్తానా చేతుల మీదుగా అవార్డు ప్రశంసా పత్రము తోపాటు 1250 రూపాయలు బహుమతి అందుకోవడం గౌరవంగా ఉందన్నారు. రజియా సుల్తానా కు ఆర్టీసీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ వో వెంకటరమణ, ట్రాఫిక్ సి ఈ చాన్ భాష, డి ఎస్ ఓ శంకర్ ప్రసాద్, డిపో మేనేజర్ మాధవి లత, ఎడియం కిషోర్ డిఎం వినోద్ కుమార్,తదితరులు పాల్గొని ప్రశంసించారు.

# మహిళ మెడలో గొలుసు లాక్కెళ్లిన ఆగంతకులు

ఏమాత్రం ఆనవాళ్లు కనిపించకుండా దొంగలు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. ఓ పథకం ప్రకారం ముందుగా బైక్‌ను దొంగిలించారు.. ఆ తర్వాత ఆ బైక్ మీద వచ్చి ఓ మహిళ మెడలో బంగారం గొలుసు లాక్కెళ్లారు. బైక్‌ను మార్గమధ్యలో వదిలేసి పరారయ్యారు. ఈ ఘటన ఒంగోలు నగరంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే... ఆదివారం తెల్లవారు జామున స్థానిక రాజీవ్ కాలనీ 6వలైన్‌లో ఓ బైక్‌ను దొంగిలించారు. అక్కడ నుంచి వెళ్లి సంతపేట ఆంజనేయస్వామి గుడి మూల మీద ఉన్న పాలబూత్‌లో ఉదయం 5.30 గంటలకు శేషమ్మ అక్కడ శుభ్రం చేస్తుండగా ఇరువురు ఆగంతకులు బైక్‌పై వెళ్లి ఆమె మెడలో బంగారం గొలుసు (సుమారు నాలుగు సవర్లు) లాక్కొని బైక్ మీద పరారీ అయ్యారు. ఇదే క్రమంలో ఈ బైక్‌ను సౌత్ బైపాస్ రోడ్డులోని నరాచి హోటల్ వద్ద పార్కింగ్ చేసి దొంగలు పరారీ అయ్యారు. బైక్ నడిపే వ్యక్తి హెల్మెట్ ధరించాడు. వెనుక ఉన్న వ్యక్తి మంకీ క్యాప్ ధరించి ఉన్నాడు.

# పోలవరం ప్రాజెక్టును విస్మరించిన కేంద్ర బడ్జెట్

**పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల ఊసే లేదు ?**

**ఏపీ కు మొండి చెయ్యి**

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులతో అప్పులు ఇస్తారా**

**విదేశీ పెట్టుబడులను మరింత బార్ల తెరిసి బడ కార్పొరేట్ వ్యక్తులకు ఊడిగిం చేసే మోడీ బడ్జెట్**

**రాయలసీమకు ప్రాజెక్టు ఇవ్వడంలో నిర్లక్ష్యం చేసిన కేంద్ర ప్రభుత్వం!**

**సిపిఐజిల్లాకార్యదర్శి ఎన్. రంగనాయుడు**



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 1 ( నంది పత్రిక )** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2025 26 బడ్జెట్లో మొత్తం వ్యయం రూ 50, 65,345 కోట్లుగా ప్రకటించి సవరించిన అంచనాలలో అదే రూ 49,64,842 కోట్లకు తగ్గించి ఇప్పుడు మళ్లీ రూ 53,47,315 కోట్లు ఘనంగా ప్రకటించారని ఇది పేద ప్రజలను కాగితాల్లో మోసగించడమేనని సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు విమర్శించారు. ఆదివారం ఆయన కేంద్ర బడ్జెట్ పై ఒక ప్రకటన విడుదల చేశారు ఉభయ రాష్ట్రాలకు అతిపెద్ద బహుళార్థక జాతీయ పోలవరం ప్రాజెక్టును ఈ బడ్జెట్లో నిధులు తక్కువగా కేటాయించి పోలవరం ప్రాజెక్టుకు తీవ్ర అన్యాయం చేశారని ఎన్.రంగనాయుడు తెలిపారు జాతీయ ప్రాజెక్టుకు త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులకు నిధులు కేటాయించడంలో తీవ్ర అన్యాయం చేశారని. పేర్కొన్నారు. నేడు కేంద్ర ప్రభుత్వం చంద్రబాబు అండదండలతో అధికారం లో ఉన్న ఏపీకు ప్రపంచ బ్యాంకు నుండి అప్పులతో నిధులు కేటాయించడం దారుణమన్నారు. ఏపీ గ్రామీణ రహదారులు పట్టణ మురుగు నీటిపారుదల ప్రకృతి వ్యవసాయం రహదారులు వంతెనలు అమరావతి రాజధాని కి అమరావతి సమకృత పట్టాభివృద్ధికి నిధులు కేటాయింపులు ప్రపంచ బ్యాంకు అప్పులతో కేటాయించడం సిగ్గుమాలిన చర్యని విమర్శించారు. మెడికల్ టూరిజం తదితర రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించడం ఇది మరింత పేద ప్రజలకు తీవ్ర హాని చేస్తుందని వైద్య రంగాన్ని పూర్తిగా ప్రైవేటుకరణం చేయడం కోసం ఎన్నారై లను ఆహ్వానించరని,అన్నారు రాష్ట్ర విభజన సందర్భంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం రాయలసీమ పూసే ఎత్తకపోవడం నిర్లక్ష్యానికి నిదర్శమ ని వారు విమర్శించారు ఉపాధి హామీ పథకానికి నిధులు తక్కువగా కేటాయించాలని 125 రోజుల పని దినాలు అమలు చేస్తామంటూ 95 కోట్లు కేటాయించడం పెద్ద గొప్పగా చెప్పుకుంటున్నారని అదే నిజంగా 125 రోజులు పని ఇవ్వాలంటే కనీసం మూడు లక్షల కోట్లు కావాలని అంటే ఈ పథకాన్ని క్రమక్రమంగా రద్దు చేయడానికి మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకుందని మధు పేర్కొన్నారు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కర్ణ కాకుండా కేంద్రం సొంత మైనింగ్ ప్రస్తావం లేదని మధు విమర్శించారు చివరగా ఈ బడ్జెట్ సంక్షేమం కోసం కాకుండా కార్పొరేట్ వర్గాల ప్రయోజనం కోసమే ఇది రూపొందించిందని ఆయన తెలిపారు అందుకే అన్ని వర్గాల ప్రజలు ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 జరిగే సార్వత్రిక సమ్మెలో మన వాణి వినిపించి కేంద్ర ప్రభుత్వంకి తగిన బుద్ధి చెప్పాలని. పిలుపునిచ్చారు

# చంద్రబాబు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు వెంటనే అరెస్ట్ చేయాలి

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ**





**కర్నూలు నంది పత్రిక.....** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పై వైకాపా నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా, పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 36వ వార్డు వై జంక్షన్‌లో టీడీపీ శ్రేణులు, ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు, యువ నాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ పాల్గొని అంబటి రాంబాబు దిష్టిబొమ్మకు నిప్పు పెట్టి, నినాదాలతో తమ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వై జంక్షన్ నుండి ఫోర్త్ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించి, అంబటి రాంబాబు పై కేసు నమోదు చేయాలని ఫోర్త్ టౌన్ ఎస్సై గోపినాథ్ గారికి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర మరియు 41వ వార్డు ఇన్చార్జి నాగేశ్వరరావు మరియు సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది...



# రేపు నగరపాలకలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**



**కర్నూలు నంది పత్రిక......** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 గంటలకు స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి నగరపాలకకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరు అవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి వెలుగులు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖిత పూర్వకంగా సమర్పించవచ్చని తెలిపారు.ప్రతి ఫిర్యాదు స్వీకరించబడిన వెంటనే సంబంధిత అధికారులకు పంపి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు స్వయంగావెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని కమిషనర్ వివరించారు.

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**



**కర్నూలు , నంది పత్రిక...**ఫిబ్రవరి నెల 2 వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారుల (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## పాదయాత్రతో మంత్రాలయం చేరుకున్న కర్ణాటక భక్తులు



**మంత్రాలయం ,న్యూస్** ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమెన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు కర్ణాటక రాష్ట్రం నుండి భక్తులు ఆదివారం పాదయాత్ర తో చేరుకున్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి జిల్లా సింధనూర్ తాలూకా లోని తెక్కలకోటకు చెందిన శ్రీ గురు రాఘవేంద్ర స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు 7 వందల మంది భక్తులు శుక్రవారం ఉదయం 7 గంటలకు బయలుదేరి 120 కిలోమీటర్ల దూరం నుంచి మహిళలు చిన్నారుల కలిసి పాదయాత్ర చేపట్టిన వారు ఆదివారం సాయంత్రం 6 గంటలకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు పుట్టస్వామి మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా పాదయాత్ర చేస్తూ మంత్రాలయం వస్తున్నట్లు తెలిపారు. గ్రామ దేవత మంచాలమ్మను రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళవారం హారతులు స్వీకరించారు. అనంతరం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆశిస్సులు పొందారు.

## వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చదవాలి

**-మండల విద్యాధికారి నాగరాజు**



**కొత్తపల్లి - నంది పత్రిక :** ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే ప్రతి విద్యార్థి వంద శాతం ఉత్తీర్ణతఅ సాధించేలా చదవాలని మండల విద్యాధికారి నాగరాజు సూచించారు. మండల పరిధిలోని దుద్యాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జరుగుతున్న ప్రత్యేక తరగతులను తనిఖీ చేశారు. అందులో భాగంగా విద్యార్థుల నైపుణ్యాలను, విద్యా అభ్యసనాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించేందుకు ఇష్టపడి చదవాలని అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులలో ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థవంతమైన రీతిలో బోధించాలని సూచించారు. మార్చి నెలలో జరిగే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రతి విద్యార్థిని సిద్ధం చేయాలన్నారు. విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థి మంచి ఉత్తీర్ణత సాధించి ప్రభుత్వ పాఠశాలల పేరు నిలబెట్టాలన్నారు. అర్థం కాని సబ్జెక్టులను ఉపాధ్యాయులతో మరలా చెప్పించుకుని ఉత్తీర్ణత సాధించేందుకు కష్టపడాలన్నారు. పబ్లిక్ పరీక్షలపై భయం వీడి శ్రద్ధతో చదువుకోవాలన్నారు. పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది లాంటిది అన్నారు. ఉన్నత చదువులు చదివి మంచి భవిష్యత్తును అందిపుచ్చుకోవాలంటే పదవ తరగతి కీలకం అన్నారు. విద్యార్థి క్రమశిక్షణతో మెలిగి ఉజ్వల భవిష్యత్తును అందుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## భారతాల పున్నమి ప్రత్యేక పూజలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** శ్రీ విశ్వావసు నామ సంవత్సరం మాఘ మాసం ఆదివారం రోజున భారతాల పున్నమి సందర్భంగా సందర్భంగా మండల కేంద్రమైన కొత్తపల్లి గ్రామ శివారులలో జమ్ములమ్మ దేవాలయంలో భారతాలు పున్నమి ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తులు నిర్వహించారు. జమ్ములమ్మ దేవి అమ్మవారికి నూతన వస్త్రాలతో అలంకరణ, కుంకుమార్చన, పుష్పార్చన, మహా మంగళహారతి వంటి విశేష పూజలు జరిపించారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పల్లా నాగరాజ అయ్య ఆధ్వర్యంలో ఆనవాయితీగా శ్రీ జమ్ములమ్మ దేవి అమ్మవారికి ఒడి బియ్యం కార్యక్రమము భక్తులచే నిర్వహించారు. అమ్మవారిని కొలిచిన వారికి కొంగు బంగారంగా అమ్మవారి కృపా కటాక్షాలు ఉంటాయని పెద్దల నానుడి. కొత్తపల్లి, వీరాపురం, బావాపురం, కురుకుంద, వడ్ల రామాపురం గ్రామాల ప్రజలు అమ్మవారికి కాయ కర్పూరం, నైవేద్యం సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పల్లా నాగరాజ అయ్యా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు



# బనగానపల్లె లో మంత్రి పర్యటన అభివృద్ధి పనుల పరిశీలన



**బనగానపల్లె ఫిబ్రవరి 1నందిపత్రిక** రాష్ట్ర రోడ్లుమరియు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదివారం బనగానపల్లె పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించారు.ముందుగా బనగానపల్లె కోవెలకుంట్ల బైపాస్ రోడ్డు పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. జుర్రేరు వాగు ముంపు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు.జుర్రేరు వాగు సైడ్ వాల్ మరియు వాకింగ్ ట్రాక్ పనులను తనిఖీ చేశారు.అనంతరం కూరగాయల మార్కెట్‌లో నిర్మిస్తున్న చేపలు, మాంసం దుకాణాల పనులను పరిశీలించారు.బస్ స్టేషన్ సమీపంలో డ్రైనేజ్ పనులను వేగవంతం చేయాలని సూచించారు.నూతన షాది ఖానా నిర్మాణాన్ని పరిశీలించారు.పాత ఎమ్మార్వో కార్యాలయం పునరుద్ధరణ పనులపై సూచనలు చేశారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని అక్కడి అధికారులను మంత్రి ఆదేశించారు.



# బొల్లవరం గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు





## సరైన ధ్రువపత్రాలు లేని 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం
## శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

**మహానంది ఫిబ్రవరి 01 (నంది పత్రిక):-** నంద్యాల జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా మరియు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించాలన్న జిల్లా ఎస్పీ శ్సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలోని యూ.బొల్లవరం గ్రామంలో తెల్లవారుజామున సబ్ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సహాయంతో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా అనుమానితులు, నేరచరిత్ర గలవారు,రౌడీషీటర్లు మొదలగు వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.ఇందులో సరైన ధ్రువపత్రాలు లేని 04 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ మరియు నేరాలను నివారించడమే లక్ష్యంగా మరియు ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహించడం జరుతుందని ఎస్ఐ తెలిపారు.అనంతరం ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలకు అల్లర్లకు వెళ్లకుండా ఐకమత్యంగా జీవించాలన్నారు.ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని తద్వారా సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు మరియు చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని మరియు కొత్త చట్టలపై అవగాహన కల్పించారు.అత్యవసర సమయంలో వినియోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అనగా మహిళలకు వివరిస్తూ చైల్డ్ మ్యారేజ్ కు సంబంధించి 1098 ,సైబర్ క్రైమ్ కు సంబంధించి 1930 ,ఎమర్జెన్సీ డయల్ 100,112, నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.



# కొలను భారతీ దేవి క్షేత్రంలో నవ చండీ హోమం



**కొత్తపల్లి - నంది పత్రిక :** కొలనుభారతి పుణ్యక్షేత్రంలో ఆదివారం 67వ భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని సద్గురు సరస్వతీ నారాయణస్వామి ఆశీస్సులతో కాకనూరు శారదాపీఠం శారద జ్ఞానపీఠం పీఠాధిపతి శివ యోగేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో నవ చండీ హోమం జరిపించారు. ఉదయకాలమున అమ్మవారిని మంగళ వాయిద్యాలతో మేలుకొలుపు, ప్రత్యేక అలంకరణ, పంచామృత అభిషేకాలు, మహా నివేదనం వంటి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు, అనంతరం 54 భార్యాభర్తల జంటల చే సామూహిక నవ చండీ హోమం వేద పండితుల వేద మంత్రోచ్చారణల సాంప్రదాయాలు సారంగా, భక్తిశ్రద్ధలతో జరిపించారు. తదనంతరం భక్తాదులకు తీర్థ ప్రసాదములు నిర్వహించారు. సామూహిక నవ చండీ హోమం ఆలయ క్షేత్రంలో కన్నుల పండుగగా నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అదేవిధంగా నందికొట్కూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజ శేఖర్ రెడ్డి శేఖర్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసుకున్నారు



# కేసిఆర్ సిట్ విచారణకు నిరసనగా బిఆర్ఎస్ శ్రేణుల ధర్నా.



**కేసముద్రం, ఫిబ్రవరి 01(నంది పత్రిక):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలన, ఇచ్చిన హామీల అమలు నుండి ప్రజల దృష్టి మరల్చడానికే బిఆర్ఎస్ శ్రేణులపై ముఖ్యమంత్రి లేనిపోని ఒత్తిడిలు చేస్తున్నారని బిఆర్ఎస్ కేసముద్రం మండల అధ్యక్షుడు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్ లు అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపట్టాలని బిఆర్ఎస్ రాష్ట్ర కార్యానిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనను గాలికొదిలేసి, ప్రజలకు ఇచ్చిన హామీల మాటెత్తకుండా గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులపై అనాలోచిత కేసులతో ఇబ్బంది పెడుతున్నారని ప్రభుత్వ తీరును ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి అనునిత్యం కృషి చేసిన బిఆర్ఎస్ అధినాయకత్వంపై వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ మండల అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్, గుంజపడుగు కొమ్మాలు, బిఆర్ఎస్ సర్పంచులు ఈసం లక్ష్మీనారాయణ, వాంకుడోత్ రవి నాయక్, ఏర్పుల కుమారస్వామి, ఎదురబోయిన సూరయ్య, కందునూరి మహేష్, బాలాజీ, మంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ లు ఊకంటి యాకూబ్ రెడ్డి, కొంద్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, గణపారపు సరిత రమేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఎక్స్ ఆఫీసియో మెంబెర్ గా శ్రీ పి శ్రీనివాసాచార్యులు.



**శిరివెళ్ల : (నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ ధర్మకర్తల నియామక ప్రక్రియ పూర్తి అయిన విషయం విధితమే అనంతరం ఆలయ ఎక్స్ అఫీషియో మెంబర్ గా ప్రధాన అర్చకులు శ్రీ పి శ్రీనివసచార్యులను గ్రామ ప్రముఖులు పెద్దలు ప్రజలు ఆలయ అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆలయ చైర్మన్ వారికి ధర్మకర్తలకు దిశ నిర్దేశం చూపుతూ ఆలయ ఉత్సవాలు విశేష ప్రతిష్ఠ పూజ కార్యక్రమాలు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు శ్రీనివాసాచార్యుల వారు ఎంతగానో దోహదం చేస్తారని ఈ సందర్భంగా గ్రామస్తులు కొనియాడారు. ఎక్స్ అఫీషియో మెంబర్ గా నియామక పత్రం అందుకున్న శ్రీనివాసాచార్యుల వారిని ఆంధ్రప్రదేశ్ స్టేట్ డైరెక్టర్ కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ కల్లూరి శకుంతలమ్మ వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ మారి నాయుడు మరియు గ్రామ ప్రముఖులు ప్రజలు పట్టు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు.

# బ్రహ్మోత్సవాల విశిష్టత..




సృష్టికర్తయిన బ్రహ్మదేవుడు స్వయంగా ఆరంభించినట్లు పురాణాలలో చెప్పబడింది. ఇవి 9 రోజులు నుంచి 21 రోజులపాటు చేయాలని శాస్త్రం.ఇవి అత్యంత వైభవపూరితమైన వార్షిక ఆలయ ఉత్సవం. మహానంది క్షేత్రంతో పాటు,అనేక హిందూ దేవాలయాలలో ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రతిరోజూ నిత్యోపాసన, ఉదయం,సాయంత్రం స్వామివారిని వివిధ వాహనాలపై ఊరేగిస్తారు.ఎన్నోరకాల బలి కార్యక్రమాలు,ప్రాయశ్చిత్త హోమాలు ఇలా ముఖ్యమైన వాటి సమాహారమే బ్రహ్మోత్సవాలు. బ్రహ్మ చేత నిర్వహింపబడే ఉత్సవాలు కాబట్టి "బ్రహ్మోత్సవాలు" అని పేరు వచ్చింది. సంస్కృతంలో 'బ్రహ్మ' అంటే గొప్పది లేదా అత్యుత్తమైనదనీ 'ఉత్సవం' అంటే పండుగ అని అర్థం. బ్రహ్మోత్సవాలంటే ఆలయాలలో జరిగే 'అత్యుత్తమమైన పండుగ'. ఈ బ్రహ్మోత్సవాలు సమయంలో సకల దేవతలు,దిక్పాలకులు,సప్త ఋషులు,యోగులు, సిద్ధులు,గంధర్వులు యక్షులు,కిన్నర కింపురుషులు, అప్సరసలు,ఈ ఉత్సవాలకు వస్తారని, ఈ సమయంలో భగవంతుని దర్శనం చేసుకోవడం కానీ క్షేత్ర పరిసరాల్లో ఉండడం అత్యంత శ్రేష్ఠమని శాస్త్రవాక్యం. బ్రహ్మోత్సవం అనేది ఒక గొప్ప వార్షిక ఉత్సవం. దీని గురించి స్కాంద పురాణంతో పాటు అనిరుద్ధ సంహిత, పురుషోత్తమ సంహిత అనే గ్రంథంలో తెలిపియున్నారు. ఇలా దేవాలయాల వార్షిక ఉత్సవాలు మరియు సాధారణంగా ఆలయ పూజా దినచర్యలతో వ్యవహరించే పురాతన వైదీక & వైఖానస, పాంచరాత్ర,స్మార్త,శైవం, ఇలా ఆగమ గ్రంథాలలో వివరంగా .మహోత్సవ-విధి అని స్పష్టంగా మహర్షులచే చెప్పబడి ఉన్నది.ధ్వజారోహణ,అంకురార్పణతో అనుసంధానించబడిన వివిధ ముందుగా నిర్వచించి ప్రారంభించాలి ప్రతి రోజు వివిధ వాహనాలపై ఊరేగింప,బ్రహ్మోత్సవ కాలంలోని ప్రత్యేక ఆచారాలతో పాటు ఇతర ఐచ్ఛికంగా ఆచార్యుని అభీష్టానుసారం కొన్ని ఇతర వేడుకలను బ్రహ్మోత్సవంలో జోడించవచ్చు . .ఆలయాలలోని ప్రధాన దేవతల గౌరవార్థం బ్రహ్మ స్వయంగా ఉత్సవాన్ని నిర్వహిస్తాడని నమ్ముతారు. బ్రహ్మోత్సవం సాధారణంగా ఒక గొప్ప సందర్భం. ఇది అద్భుతమైనది, మరియు ఆనందంలో నిండి నిబిడీకృతమై ఉండేది. ఆగమ గ్రంథాలలో బ్రహ్మోత్సవాల వలన కలిగే ప్రయోజనాలు ఏమిటో క్రింద ఈ చెప్పిన విధంగా తెలుపుతున్నాయి. ఆలయ ఆధ్యాత్మిక శక్తిని పెంచి మూలమూర్తులకు(శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారికి) బ్రహ్మతేజోభివృద్ధిని కలిగిస్తుంది. తద్వారా సంవత్సరం పొడవునా ఆలయాల్లో భగవద్దర్శనం చేసుకునే భక్తులకు అవసరమైన కోరికలు నెరవేరుతాయి.అన్ని కార్యాలకు విఘ్నవినాశనమవుతాయి.. (దుర్భిక్ష,దుర్వృక్ష నాశనం ) కరువుకాటకాలు సంభవించకుండా దేశాన్ని కాపాడుతుంది.(రాజ్యవర్ధక,లక్ష్మీ-ప్రీతికర) ప్రజలు, పాలకులకు మరియు రాష్ట్రానికి,దేశానికి శ్రేయస్సును ప్రసాదిస్తుంది. (ఆర్ష,మానుష).సమస్త మానవాళిని, సత్పురుషులు,సాధువులతో పాటు సమస్త ప్రాణి కోటిని రక్షిస్తుంది. (దైవిక,సర్వ-రక్షితార్థ - ప్రజా-సుఖావహా ).) ప్రజలరక్షణ,సంతోషం కోసం ప్రార్థిస్తుంది. కాబట్టి ఈ వార్షిక ఉత్సవాలు చాలా ప్రాధాన్యమైనది.లోకాన్ని సంరక్షించేదిబ్రహ్మోత్సవ లోపం వలన అనేక ఇబ్బందులు కలుగుతాయని తెలుస్తోంది. కాబట్టి వార్షీక ఉత్సవాదులు ఎటువంటి దోషములు లేకుండా శ్రద్ధాభక్తులతో చేయాలనీ వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.

**సేకరణ నంద్యాల ప్రతినిధి...**

# రసవత్తరంగా బండలాగుడు పోటీలు.



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 1 (నంది పత్రిక):** మండల కేంద్రం రుద్రవరం సమీపంలో వెలసిన శ్రీ జంబులా పరమేశ్వరి 13వ వార్షికోత్సవ సందర్భంగా బండలాగుడు పోటీలు రసవత్తరంగా జరిగాయి. ఆదివారం ఉదయం రుద్రవరంలో వెలసిన జంబులా పరమేశ్వరి ఉత్సవ విగ్రహాన్ని గ్రామ పెద్దలు ప్రజలు ఊరేగింపుగా గ్రామ సమీపంలో ఉన్న ఆలయానికి తీసుకొని వెళ్లి అక్కడ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీలలో కర్నూలు, కడప ,నంద్యాల జిల్లాల నుంచి వచ్చిన 17 జతల వృషభములు పాల్గొనగా వీటిలో గెలుపొందిన వృషభములకు 25 వేల నుంచి రూ 4000 వరకు 6 బహుమతులను నిర్వాహకులు అందజేశారు. ఉత్సవాలలో నిర్వహించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు నిర్వాహకులు భోజన వసతులు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# గంజాయి స్మగ్లర్ల దాడిలో మృతిచెందిన కానిస్టేబుల్ సౌమ్య కుటుంబానికి రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా

గంజాయి స్మగ్లర్ల దాడిలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గజ్జల సౌమ్య (25) కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా నిలిచింది. ఆమె కుటుంబానికి రూ. 1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. దీంతో పాటు సౌమ్య సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఆమె పదవీ విరమణ వయసు వరకు పూర్తి జీతాన్ని కుటుంబ సభ్యులకు చెల్లించనున్నట్లు వెల్లడించింది. సౌమ్య అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిజామాబాద్ జిల్లా మాధవనగర్ వద్ద జనవరి 23న వాహనాల తనిఖీ చేస్తుండగా గంజాయి స్మగ్లర్లు కారుతో సౌమ్యను ఢీకొట్టారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన ఆమె, వారం రోజులుగా హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం రాత్రి కన్నుమూశారు. ఆదివారం ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గాంధీ ఆసుపత్రికి వెళ్లి సౌమ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. విధి నిర్వహణలో ఆమె చూపిన ధైర్యం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ ఘటనకు కారణమైన వారిని కఠినంగా శిక్షిస్తామని, ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# దేశ వ్యాప్త ఆశల సమ్మెను జయప్రదం చేయండి

## గుంటి వేణుగోపాల్

కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 నంది పత్రిక ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆశల సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గుంటి వేణుగోపాల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యు మరియమ్మ, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి శాంతమ్మ లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక యాయిజీ జిల్లా కార్యాలయంలో సమ్మె కరపత్రాలను ఆవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోర్టు రద్దు చేయాలని, స్కీం వర్కర్లైన ఆశా, అంగన్వాడి, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలన్నారు. అలాగే స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆశా కార్యకర్తలకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యాల కల్పించాలని, కరోనా కాలములో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక అలవెన్స్ మొత్తము తక్షణం ఇవ్వాలని, జాతీయ సెలవులు, పండగ సెలవులు, సాధారణ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మె లో భాగంగా కడపలో ఆశా కార్యకర్తల మానవహారం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని ఆశా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.



ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ యూనియన్ జిల్లా కోశాధికారి సి అమ్ములు,జిల్లా ఉపాధ్యక్షులు బాల కుళాయమ్మ, వరలక్ష్మి, జిల్లా జాయింట్ సెక్రెటరీ శ్రీదేవి, జిల్లా నాయకులు నారాయణమ్మ, దోరతి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధ మహిళపై అత్యాచారయత్నం కేసులో నిందితుడి అరెస్టు

### నిందితుడి పై ఎస్సీ ఎస్టీ అత్యాచారయత్నం కేసు నమోదు




బనగానపల్లె ఫిబ్రవరి 1 నంది పత్రిక బనగానపల్లె మండల పరిధిలోని ఎనకండ్ల గ్రామంలో గత నెల 15వ తారీఖున ముద్దవరం లక్ష్మమ్మ అనే వృద్ధ మహిళపై అదే గ్రామానికి చెందిన దాట్ల అమర్నాథ్ అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడ్డ సంఘటనలో ఆదివారము పోలీసులు నిందితున్ని అరెస్టు చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అత్యాచారయత్నం కేసు నమోదు చేశారు. డోన్ డి.ఎస్.పి శ్రీనివాసులు ఆదివారం విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల మేరకు గత నెల సెప్టెంబర్ 15వ తారీఖున ఎనకండ్ల గ్రామానికి చెందిన ముద్దవరం లక్ష్మమ్మ( 70)అనే వృద్ధ మహిళ సాయంత్రం సమయంలో పశువులకు గడ్డి తీసుకుని వచ్చేందుకు పొలం వైపు వెళ్ళగా అదే గ్రామానికి చెందినదాట్ల అమర్నాద్( 22)అనే వ్యక్తి ఒంటరిగా వెళ్తున్న ఆమెను అనుసరించి వెనుక వైపు నుండి ఆమెను పట్టుకొని ఆమెపై అత్యాచారం చేసేందుకు బలాత్కరించి గాయపరిచాడని ఆ అవమాన భారంతో ఆ వృద్ధ మహిళ వారం రోజుల తర్వాత చనిపోయిందన్నారు. వృద్ధ మహిళ కుమారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయన్నారు. నిందితుడిపై ఇవే కాకుండా గ్రామంలో జరిగిన మరో రెండు సంఘటన ల్లో ఇతని పై కేసులు ఉన్నట్లు తెలిసిందన్నారు ఆ కేసుల్లో కూడా మహిళలపై అత్యాచారం యత్నం చేసేందుకు నిందితుడు ప్రయత్నించినట్టు నమోదయాయని తెలిపారు .ఈ కేసులో నిందితుడి పై అత్యాచార యత్నం, ఎస్సి, ఎస్టీ కేసు నమోదు చేశామని నిందితుడికి కఠిన శిక్ష పడేలా కేసు రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కేసును దర్యాప్తు చేసి నిందితున్ని పట్టుకొన్న పట్టణ, గ్రామీణ సీఐ లు ప్రవీణ్ కుమార్, మంజునాథ్ రెడ్డి, గ్రామీణ ఎసై కల్పనను డిఎస్పీ అభినందించారు.

# వైసిపి నాయకులు అంబటి రాంబాబు పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలి:

### ప్రసన్న లక్ష్మి టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు.

### రూరల్ సర్కిల్ కార్యాలయంలో అంబటి రాంబాబు పై ఫిర్యాదు చేసిన టిడిపి మహిళ నాయకురాలు.




నందికొట్కూరు ఫిబ్రవరి 1 ( నంది పత్రిక) వైసిపి నేత అంబటి రాంబాబు సీఎం చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, టిడిపి పట్టణ మహిళా నాయకురాలు డాక్టర్ వనజ తో కలిసి ఆదివారం రూరల్ సర్కిల్ కార్యాలయం నందు సిఐ సుబ్రహ్మణ్యం కు ఫిర్యాదు అందజేశారు. అనంతరం టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మీ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన కొనసాగిస్తున్న తమ అధినేత సీఎం చంద్రబాబుపై వైసీపీ నేత అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికావని, బేషరత్తుగా సీఎం చంద్రబాబు నాయుడు కు క్షమాపణ చెప్పాలని , లేనిపక్షంలో అతనికి రాజకీయ భవిష్యత్తు లేకుండా చేస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ధనురుహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం



కర్నూలు నంది పత్రిక మానవతా దృక్పథమే, సేవా తత్వమే ధనురిహి ఫౌండేషన్ ధ్యేయమని ఫౌండేషన్ సభ్యులు శేషాద్రి,శ్యామ్ లు తెలిపారు. ఆదివారం ధనురిహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వెనక ఉన్న కంప్యాషన్ సొసైటీ హోమ్ ఆఫ్ హోప్ అనే అనాధ ఆశ్రమం నందు అన్నదానం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో మానవతా దృక్పథంతో సేవ చేస్తూ ధనురిహి ఫౌండేషన్ ముందుకు సాగుతుందని అన్నారు.వృద్ధాశ్రమల్లో వృద్ధులకు, అనాధ ఆశ్రమం లో ఉంటున్న పిల్లలకు మరియు రోడ్లపై ధీనస్థితి ని గుర్తించి వారికి సహాయం చేయడం జరుగుతుందని అన్నారు. వివిధ కాలాల్లో, ఆ కాలలకు అనుగుణంగా దుస్తులు, దుప్పట్లు, ప్లేట్లు, అందించడం జరుగుతుందని అన్నారు.మానవ సేవే – మాధవ సేవా అనే భావనను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రతి మనిషి ఏదో ఒక రూపంలో సహాయం చేయాలనే సంకల్పాన్ని అలవర్చడమే మా ఆశయమని అన్నారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్ మాట్లాడుతూ ఇతరులకు సహాయం చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. మనిషికి , మనిషికే భరోసా అనే అంశాన్ని మనమంతా కల్పించాలని అన్నారు. పిల్లలందరూ ఆత్మస్థైర్యంతో ఉండి, ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా అడుగులు వేయాలని అన్నారు.భవిష్యత్తు లో ఇదే స్ఫూర్తితో, మానవతా దృక్పథంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అలీ,శ్రీనాథ్,శివారెడ్డి,నిఖిల్,రాఘవేంద్ర,భార్గవ్,సిరిన్,మహేష్ పాల్గొన్నారు.



# మహానందీశ్వరుని లీలలు అనంతం



మహానంది ఫిబ్రవరి 01 (నంది పత్రిక):- మహానందీశ్వరుని లీలలు అనంతం అని కడప జిల్లా దువ్వూరుకి చెందిన వెంకటేశ్వర రెడ్డి దంపతులు తెలిపారు.వారు మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో వివాహం చేసుకున్నామని తెలిపారు.అప్పటి నుండి కొడుకులు, కూతుళ్ళ,మనవులు,మనవరాళ్ళు,మునిమనవుళ్ళు,తో మా కుటుంబం దినదినాభివృద్ధి చెందుతున్నామని షుమారు 40 సంవత్సరాలుగా మాఘ పౌర్ణమి రోజున స్వామి వారి కళ్యాణం చేసుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు.మహానందీశ్వర స్వామివారి అనుగ్రహం చాలా గొప్పదని తెలిపారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



కర్నూలు నంది పత్రిక..... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# అంబటి..నీకు రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తాం

### ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

నందికొట్కూరు ఫిబ్రవరి 1 ( నంది పత్రిక ) టిడిపి అధినేత ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసిపి నాయకులు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సహించేది లేదని, తక్షణమే సీఎం చంద్రబాబు నాయుడుకి క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాజకీయ భవిష్యతే లేకుండా తెలుగు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య హెచ్చరించారు. ఆదివారం టిడిపి కార్యాలయం నందు సీఎం చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ రాష్ట్రంలో సుభిక్షమైన సుపరిపాలన కొనసాగుతున్న నేపథ్యంలో ఓర్వలేని వైయస్ జగన్మోహన్ రెడ్డి తన పార్టీ నాయకులతో కుల మతాలను రెచ్చగొట్టేలా, శాంతిభద్రతల విఘాతం కలిగించేలా తమ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు పై వైసీపీ నాయకులు అంబటి రాంబాబు చేసిన అనుచిత దురహంకర వ్యాఖ్యలే అందుకు నిదర్శనం అన్నారు. వైసీపీ నేతల దుర్మార్గమైన పాలన నచ్చకే ప్రజలు 11తో సరిపెట్టారని, అయినా బుద్ధి రాలేదని అందుకే సీఎం చంద్రబాబుపై కించపరుస్తూ అవమానపరిచరని మరోసారి ప్రజలు వారికీ రాజకీయ భవిష్యత్తు లేకుండా చేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అంబటి రాంబాబు సభ్య సమాజంలో తలదించుకునేలా దురహంకార వ్యాఖ్యలు చేయటం సిగ్గుచేటన్నారు. తమ అధినేత పై ఇలాంటి వ్యాఖ్యలు సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుండ్రెడ్డి మోహన్ రెడ్డి, టిడిపి పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి, భాస్కర్ రెడ్డి, పలు చాని మహేశ్వర్ రెడ్డి, టీడీపీ పట్టణ మహిళ నాయకురాలు డాక్టర్ వనజ,తెలుగు యువత పట్టణ అధ్యక్షులు ప్రభు కుమార్, టిడిపి నాయకుల కళాకర్, మల్లికార్జున్ రెడ్డి, భరత్ రెడ్డి, జిల్లా యువత ఉపాధ్యక్షులు మద్దిలేటి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ప్రజా సమస్యల పై మంత్రి ప్రజా దర్బార్

### ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లె ఫిబ్రవరి 1నందిపత్రిక ప్రజా సమస్యల పై మంత్రి బీసి జనార్దన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్బంగా వచ్చిన సమస్యల పై మంత్రి పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె మంత్రి గారి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి గారి ఆధ్వర్యంలో నిర్వహంచిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు...

### టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ...

### రవిచంద్రకు బాధ్యతలు

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కార్యనిర్వహణాధికారి (ఈవో) అనిల్ కుమార్ సింఘాల్ బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు (ఫిబ్రవరి 1న) ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శిగా పనిచేస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. అనిల్ కుమార్ సింఘాల్‌ను తక్షణమే సాధారణ పరిపాలన విభాగం (జీఏడీ)లో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

# ప్రతాపచారికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్

కేసముద్రం, ఫిబ్రవరి 01(నంది పత్రిక):మండలం లోని నారాయణపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దురుసోజు ప్రతాపచారి గత నెల 22న అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందడంతో ఆదివారం ఏకాదశ కర్మ నిర్వహించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి ప్రతాపచారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి కాంగ్రెస్ పక్షాన అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతాపచారి మృతి చెందడం పట్ల కాంగ్రెస్ కి తీరని లోటు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కూరెల్లి సతీష్, గ్రామ సర్పంచ్ ధరావత్ యమునా సుమన్ నాయక్, మార్కెట్ డైరెక్టర్లు గుగులోతు వీరన్న, చిదురాల వసంతరావు, వార్డు సభ్యులు తాడూరి కవిత ఉమేష్, మాజీ ఎంపీటీసీ దారావత్ రవి నాయక్, గ్రామ మాజీ సర్పంచ్ ఊకంటి సారంగ రెడ్డి, సపావట్ వీరన్న, గుగులోత్ మంగీలాల్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ తో..
# ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేశారు

### బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి. వైసిపి రాష్ట్ర యువజన విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్.

నందికొట్కూరు ఫిబ్రవరి 1( నంది పత్రిక ) టిడిపి రౌడీలు మాజీ మంత్రి అంబటి రాంబాబు పై దాడి హేయమైన చర్య అని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్రంలో ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి, డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ వైసిపి నాయకుల,కార్యకర్తలపై కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయించి నియంత పాలన కొనసాగించడం సరికాదని , కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని రాష్ట్ర వైసీపీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హెచ్చరించారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలోని వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయం నందు నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా, మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ మాజీమంత్రి అంబటి రాంబాబు పార్టీ ఆఫీస్ పై దాడి అత్యంత హేయమైన దాడిగా రౌడీముకలు దాడిగా పేర్కొన్నారు. దీని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో దాడులు సరికావని అక్రమ కేసులతో భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. రాష్ట్రంలో రెడ్ బుక్ పాలన కొనసాగిస్తూ తమ కార్యకర్తలకు కర్రలతో రాడ్లతో, రాళ్లతో టిడిపి కార్యకర్తలు రౌడీ ముఖాల వ్యవహరిస్తే పోలీస్ యంత్రాంగం ప్రేక్ష పాత్ర వహించిన తప్పు ఏం చేశారంటూ ఆయన ప్రశ్నించారు. పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదంలో జంతువు కలవలేదని సిట్ చెప్తే చంద్రబాబు యూ టర్న్ తీసుకొని దాడులకు పాల్పడడం సిగ్గుచేటని విమర్శించారు. సనాతన ధర్మం అంటూ తిరుగుతున్న పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు కలిసి ప్రపంచంలోనే హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు ప్రభుత్వం శాశ్వతం కాదని రేపు వచ్చేది జగనన్న ప్రభుత్వమేనని అప్పుడు మీపై మేము దాడులు చేస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి ఊహించుకోండి అంటూ హితవు పలికారు. చర్యకు ప్రతి చర్య పరిష్కారం కాదని ఏదైనా మాట్లాడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్ప హింసతో కూడిన దాడులకు పాల్పడడం సరికాదని హెచ్చరించారు. ఇలాంటి దుర్మార్గమైన పరిపాలన దేశంలో మరెక్కడ చూడలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 2న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 నంది పత్రిక ఫిబ్రవరి 2 సోమవారం జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ " అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజనల్ స్థాయిలో కూడా నిర్వహించినట్లు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలను వీవవనిశీయిఎ. ఖజూ.స్త్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు కూడా నమోదు చేసుకోవచ్చునని, అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలంటే 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## రాయలసీమ ఎత్తిపోతల పథకంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ భారీ బహిరంగ సభ... వైసిపి.





### ఫిబ్రవరి 5న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దగ్గర భారీ బహిరంగ నిరసన సభ... వైసిపి నాయకులు. బహిరంగ సభను జయప్రదం చేయండి... బైరెడ్డి సిద్ధార్థ.

జూపాడు బంగ్లా,ఫిబ్రవరి :1 :నంది పత్రిక ): రాయలసీమ ప్రాంతానికి సాగునీరు తాగునీరు అందించే ఉద్దేశంతో వైసిపి ప్రభుత్వ పాలనలో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ప్రారంభించింది అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల పథకం పై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడానికి ఎండగడుతూ ఈనెల 5వ తేదీన పోతిరెడ్డిపాడు రెగ్యులేటర్ పరిసరాల్లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల మాజీ ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఇస్సాకు భాష లు తెలిపారు. ఆదివారం మండలంలోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ను రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోయిన పనులను నాయకులు సందర్శించి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీశైలం మిగులు జలాలను రాయలసీమ ఎత్తిపోతల ద్వారా ఈ ప్రాంత రైతులు సాగు చేసుకున్న పంటలకు సమృద్ధిగా నీరు అందించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథక నిర్మాణ పనులను ప్రారంభించారన్నారు. అయితే రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను తామే నిలిపివేశామని ఒకవైపు చెపుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించడం లేదని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఈనెల 5వ తేదీన గురువారం తరిగోపుల అంచవద్ద నిర్వహించ తలపెట్టిన నిరసన భారీ బహిరంగ సభ కు స్థల పరిశీలన చేయడం జరిగింది. ఈ సభకు రాయలసీమ జిల్లాల నుండి పెద్ద ఎత్తున రైతులు వైసీపీ శ్రేణులు తరలివచ్చి జయప్రదం చేయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. 2029లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఈ ప్రాజెక్టు పనులను ముందుదు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. భారీ బహిరంగ సభకు ఆరు ఎకరాల లో ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, పి లింగాపురం గ్రామ సర్పంచ్ నాగార్జున రెడ్డి, భాస్కరపురం వైసీపీ నాయకులు కే కృష్ణ, వైసిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీలి షికారి పేట పరిసరాలలో కార్డెన్ అండ్ సెర్చ్ చేపట్టిన అర్బన్ పోలీసులు.

### నాటు సారా.. మత్తు పదార్థాలు విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవు.
### అర్బన్ సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి.



నందికొట్కూరు ఫిబ్రవరి 1 ( నంది పత్రిక) నందికొట్కూరు పట్టణంలో నీలి షికారి పేట పరిసరాల ప్రాంతాలలో ఆదివారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అర్బన్ సీఐ వై. ప్రవీణ్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాటు సారా తయారీ సిద్ధంగా ఉన్న బెల్లం ఉట బిందెలను ధ్వంసం చేసినట్లు సిఐ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలైనా నాటు సారా తయారీ , విక్రయించిన, గంజాయి లాంటి మత్తు పదార్థాలు కలిగి ఉన్న అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా టౌన్ పోలీస్ స్టేషన్ నందు గతంలో నమోదైన రెండు గంజాయి కేసుల్లో ముద్దాయిలు 8 మందిపై ఆత్మకూరు డిఎస్పి రామాంజి నాయక్ ఇచ్చిన ఆదేశాల మేరకు రౌండ్ సీట్ ఓపెన్ చేయడం జరిగిందన్నారు. గంజాయి విషయంలో గంజాయి తాగిన, అమ్మిన, రవాణా చేసిన వారిపై కేసులతోపాటు రౌడీ షేట్ ఓపెన్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలి





### మంత్రి పొన్నం ప్రభాకర్.

కేసముద్రం ఫిబ్రవరి 01(నంది పత్రిక):ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగిరేలా నాయకులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మురళి నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి లతో కలిసి చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచేలా నేతలు సమన్వయం చేసుకుంటూ పని చేయాలని సూచించారు. ఏకాభిప్రాయం లేని వార్డులపై ముఖాముఖి మాట్లాడి సర్వేల ఆధారంగానే పార్టీ టికెట్లు కేటాయించిందని, అందరూ కలిసి పనిచేయాలని తెలిపారు. కేసముద్రం మున్సిపాలిటీలో పోటీ చేసే అభ్యర్థులు ప్రతి ఒక్కరిని కలుపుకొని విజయం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఆర్టిఏ సభ్యులు రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం దుర్గేష్ ముదిరాజ్, మార్కెట్ డైరెక్టర్లు చిదురాల వసంతరావు, ఎండి అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాదగిరి, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ పోలెపల్లి నెహ్రూ రెడ్డి, దన్నసరి మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, గ్రామ అధ్యక్షుడు కొండ సురేష్, తోట సుధాకర్, విజేందర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిపై అంబటి రాంబాబు అనుచిత వ్యాఖ్యలు, సిగ్గుచేటు వైసీపీ అహంకారానికి నిదర్శనం



బద్వేల్, ఫిబ్రవరి 1 ( నంది పత్రిక ):రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని బద్వేల్ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న మరియు వారి సతీమణి కడప జిల్లా తెలుగుదేశం పార్లమెంట్ సెక్రెటరీ తీవ్రంగా ఖండించారు ప్రజాస్వామ్యంలో పదవుల గౌరవం, వ్యక్తుల మర్యాద కాపాడటం ప్రతి రాజకీయ నాయకుడి బాధ్యత వారుపేర్కొన్నారు.ప్రజల విశ్వాసంతో రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న నాయకుడిపై వ్యక్తిగత విమర్శలు చేయడం రాజకీయంగా సరైన పద్ధతి కాదని అన్నారు. రాజకీయ విమర్శలు వేరే, వ్యక్తిగత దూషణలు వేరే అని స్పష్టం చేశారు. వైసీపీ నాయకులు తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకొనేందుకు ఇటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని వారుఆరోపించారు. ప్రజలు ఇప్పటికే తీరును గమనించారని, సమయానుకూలంగా తీర్పు కూడా ఇస్తారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి గౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## నేరపూరిత రాజకీయాలే వైసీపీ సంస్కృతి: సీఎం చంద్రబాబు

### వైసీపీ హయాంలో రాజకీయాలు నేరమయం అయ్యాయన్న చంద్రబాబు
### తాము అధికారంలోకి వచ్చాక చట్టబద్ధ పాలన నెలకొల్పామని వెల్లడి
### నిరాశ, నిస్పృహలతోనే వైసీపీ నేతలు తిట్లకు దిగుతున్నారని విమర్శ
### శాంతిభద్రతలను ఉల్లంఘిస్తే ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టీకరణ

వైసీనీ రాజకీయాలు నేరమయం అయ్యాయని, వారి పాలనకు అరాచకమే నమూనాగా నిలిచిందని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. 2024లో తాము అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలనను తిరిగి నెలకొల్పామని ఆయన స్పష్టం చేశారు. నేరపూరిత రాజకీయాలే వైసీపీ సంస్కృతి అని... ప్రజా సాధికారత, ప్రజాసేవ తమ ప్రభుత్వ సంస్కృతి అని ఆయన పేర్కొన్నారు.

గతంలో వారు ధ్వంసం చేసిన ప్రతీదాన్నీ తమ ప్రభుత్వం తిరిగి నిర్మిస్తుండటాన్ని చూసి వైసీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని చంద్రబాబు అన్నారు. వారి తప్పులు రోజురోజుకు బయటపడుతుండటంతో, నిరాశ, నిస్పృహలకు లోనై ప్రతిపక్షంలో ఉన్నా కూడా దూషణలకు దిగుతున్నారని ఆరోపించారు.




అయితే, చట్టం అత్యున్నతమైనదని, తాము నెలకొల్పిన శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని చంద్రబాబు తేల్చిచెప్పారు. చట్టాన్ని, నియమాలను ఉల్లంఘించడానికి ఎవరినీ అనుమతించేది లేదని ఆయన గట్టిగా హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయం నగిరి భైరవ ప్రసాద్



పోరుమామిళ్ల, ఫిబ్రవరి 1 ( నంది పత్రిక ): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిపై మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని పోరుమామిళ్ల మండల టీడీపీ అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్ విమర్శించారు.పదవుల గౌరవం, వ్యక్తిగత మర్యాదను కాపాడటం రాజకీయ నాయకుల బాధ్యత అని అన్నారు. వ్యక్తిగత దూషణలు సరైన రాజకీయ పద్ధతి కాదని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు తమ వైఫల్యాలను దాచిపెట్టేందుకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై చేసిన వ్యాఖ్యలకు అంబటి రాంబాబు వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

నంది పత్రిక
సోమవారం 02 - 02 -2026

# ప్రకృతి వ్యవసాయానికి కేంద్ర బడ్జెట్‌లో పెద్దపీట

## ఏపీ అభివృద్ధికి బలమైన పునాది కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అభినందనలు

**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1: నంది పత్రిక** కేంద్ర బడ్జెట్‌లో ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యం ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌లో దాని విస్తరణకు రూ.155.32 కోట్ల కేటాయింపులు చేయడం కేంద్ర ప్రభుత్వ దూరదృష్టికి నిదర్శనమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతు సంక్షేమాన్ని కేంద్రంగా చేసుకుని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ దేశ వ్యవసాయ రంగానికి స్పష్టమైన దిశానిర్దేశం చేస్తుందని ఆయన కొనియాడారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతుల ఆదాయం పెరగడంతో పాటు భూమి సారాన్ని కాపాడుకునే అవకాశం కలుగుతుందని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లాంటి వ్యవసాయ ఆధారిత రాష్ట్రాలకు ఈ కేటాయింపులు ఎంతో ఉపయోగకరంగా మారతాయని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ప్రకృతి వ్యవసాయాన్ని ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ బలమైన పునాదిగా నిలుస్తుందన్నారు. రైతుల ఆదాయ వృద్ధికి స్పష్టమైన దిశ ఈరోజు కేంద్ర బడ్జెట్‌లో చిన్న, సన్నకారు రైతుల ఆదాయం పెంచే దిశగా కీలక నిర్ణయాలు తీసుకోవడం హర్షణీయమని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి కేంద్రంగా రూపొందిన ఈ బడ్జెట్ రైతుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు. రిజర్వాయర్లలో చేపల పెంపకం, మత్స్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా గ్రామీణ ఉపాధి అవకాశాలు విస్తరిస్తాయని చెప్పారు. అలాగే పశు సంవర్ధక శాఖకు ప్రోత్సాహకాలు పెంచడం పాడి రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు.

**అధిక విలువ కలిగిన పంటలకు ప్రోత్సాహం** వ్యవసాయ ఆదాయం పెంచేందుకు అధిక విలువ కలిగిన పంటలకు కేంద్రం ప్రోత్సాహం ఇవ్వడం దూరదృష్టితో తీసుకున్న నిర్ణయమని మంత్రి అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో కొబ్బరి, గంధం వంటి పంటల సాగుకు ప్రోత్సాహం ఇవ్వడం దీర్ఘకాలికంగా రైతులకు లాభదాయకంగా మారుతుందని తెలిపారు. కొబ్బరి ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక ప్రోత్సాహక పథకం ప్రకటించడం, కాయలు కాయని పాత చెట్ల స్థానంలో కొత్త చెట్ల నాటకానికి సాయం అందించడం ద్వారా తోటల ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని స్పష్టం చేశారు.

**ఎన్డీఏ ప్రభుత్వంలో ఏపీ అభివృద్ధి వేగం** ఎన్డీఏ ప్రభుత్వంలో కేంద్రం, రాష్ట్రాల సమన్వయంతో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం



అవుతుందన్న విశ్వాసాన్ని ఈ బడ్జెట్ మరింత బలపరుస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రైతుల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని సమగ్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# బోగారంలోనిపచ్చని చెట్లపై గొడ్డలి వేటు



**కీసర ఫిబ్రవరి 1:** వాల్టా చట్టానికి అక్రమార్కులు ఎక్కడికక్కడ తూట్లు పొడుస్తున్నా అధికార యంత్రాంగం తమకేమి తెలియదన్నట్లు వ్యవహరిస్తుంది. కీసర సర్కిల్ పరిధిలోని బోగారంలోని రోడ్డు పక్కన ఉన్న పచ్చని చెట్లను తమ వ్యాపారానికి అడ్డొస్తున్నాయని నిర్దాక్షిణంగా నరికివేశారు. ఏళ్లుగా పెంచుతున్న చెట్లను అక్రమార్కులు అర్ధాంతరంగా నరికివేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రతి ఏడు లక్షలు ఖర్చు చేసి మొక్కలు నాటుతుంటే.. అక్రమార్కులు ఇలా అడ్డగోలుగా చెట్లను నరికివేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. లక్షలాది రూపాయలు ప్రభుత్వ నిధులతో చెట్లను పెంచితే కనీసం ఎలాంటి అనుమతి కూడా తీసుకోకుండా నరికి వేయడం ఏమిటని, దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు చెప్పారు.

# బడ్జెట్2026 పేదలు, మహిళలు, యువతకు ప్రాధాన్యతనిచ్చిన ప్రజాహిత బడ్జెట్..

## విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ వెల్లడి

**విజయవాడ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 నంది పత్రిక** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్2026 దేశ పేదలు, మహిళలు, యువత అభివృద్ధిని కేంద్రబిందువుగా ఉంచిన సమగ్ర బడ్జెట్ అని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రత్యేక ప్రోత్సాహాలు కల్పించడం ముఖ్య విశేషమని తెలిపారు. ప్రతి కుటుంబంలో కనీసం ఒకరు వ్యాపార రంగంలో ఎదగాలన్న ఆలోచనకు ఈ బడ్జెట్ బలాన్నిస్తోందన్నారు. ఈ దృక్పథం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటినుంచో చెబుతున్న లక్ష్యాలకు అనుగుణంగా ఉందని చెప్పారు. చిన్న, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సాహం లభించేలా పలు చర్యలు ప్రకటించారని, ముఖ్యంగా బయో ఔషధాలు, అర్ధవాహక చిప్ తయారీ, కంటైనర్ తయారీ, వస్త్ర యంత్రాల తయారీ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా దేశీయ పరిశ్రమలు బలపడతాయని అన్నారు. అరుదైన



భూఖనిజాల వినియోగంపై దక్షిణాది రాష్ట్రాలకు, అందులో ఆంధ్రప్రదేశ్‌కు అవకాశాలు కల్పించడాన్ని స్వాగతించారు. చెన్నైహైదరాబాద్, హైదరాబాద్‌బెంగళూరు వేగ రైలు మార్గాల ప్రణాళిక వల్ల ఆంధ్రప్రదేశ్‌కు కూడా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మెగా వస్త్ర పార్కులు, ఖాదీచేనేత అభివృద్ధి, క్రీడా సామగ్రి తయారీ యూనిట్ల ఏర్పాటు వంటి నిర్ణయాలు ఉపాధి అవకాశాలను విస్తృతం చేస్తాయని చెప్పారు. ప్రముఖ దేవాలయాలు ఉన్న నగరాల అభివృద్ధికి నిధులు కేటాయించడాన్ని ప్రస్తావిస్తూ, ఇంద్రకీలాద్రిపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయంతో ప్రసిద్ధిగాంచిన విజయవాడకు ఇది ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. పర్యాటక రంగం అభివృద్ధితో దేశవ్యాప్తంగా వేలాది మందికి మార్గదర్శకులుగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.క్రీడా రంగంలో ఆటగాళ్లతో పాటు శిక్షకులు, వైద్య నిపుణులు, సహాయక సిబ్బంది తయారీకి దోహదపడే విధంగా చర్యలు తీసుకోవడం హర్షణీయమని చెప్పారు. దేశంలోనే క్రీడా సామగ్రి తయారీ పెంపుకు ఈ బడ్జెట్ దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 లక్ష్యాలను ప్రతిబింబించే విధంగా ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రసంగం సాగిందని పేర్కొన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యంగా పెట్టుకున్న వికసిత్ భారత్2047 దిశగా ఈ బడ్జెట్ బలమైన అడుగని, భారత్‌ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఇది ఉపయుక్తమవుతుందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయండి

## అధ్యక్షుడు..పకాడి.బస్వయ్య



**వెల్దండ ఫిబ్రవరి 01** మండల పరిధిలోని బొల్లంపల్లి గ్రామపంచాయతీ చల్లపల్లిలో బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యచరణను విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పకాడి బసవయ్య, ఉపాధ్యక్షులు కొమ్ము పర్వతాలు అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కమిటీ సభ్యుల, గ్రామ ప్రజల నిర్ణయం మేరకు ఏప్రిల్ రెండో వారంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బసవయ్య మాట్లాడుతూ.. గ్రామంలో దాదాపు 12 సంవత్సరాలుగా అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు నోచుకోలేదని, ఇప్పటికైనా కమిటీ సభ్యుల, గ్రామ ప్రజల, గ్రామ యువకుల సహకారంతో ఆవిష్కరించి, అంబేద్కర్ యొక్క ఆశయ సాధనాలను కొనసాగించాల్సిన బాధ్యత గ్రామంలోని ప్రతి యువకుడు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పకాడి జయప్రకాష్, సహాయ కార్యదర్శి పడాల పర్వతాలు, ప్రధాన కార్యదర్శి పోలే అంజయ్య, కోశాధికారి పెద్దులు, సహాయ కోశాధికారి పకాడి జగదీశ్వర్, సలహాదారులు కొమ్ము వెంకటయ్య, కొమ్ము అంతయ్య, పడాల వెంకటేష్,కొమ్ము రామస్వామి, పోలే రంగయ్య, అయోధ్య, విజయ్ కుమార్, కొమ్ము రవీందర్, బసవరాజ్, కొమ్ము సాయికుమార్, ప్రేమ కుమార్, పోలే జంగయ్య, పకాడీ జంగయ్య, పకాడి అంజయ్య, పకాడీ, వెంకటేష్ ,రామాంజనేయులు,పకాడీ గోవర్ధన్, మనోహర్, మరియు గ్రామ యువకులు పాల్గొన్నారు.

# హేమాద్రి వెంకటేశ్వర స్వామి సేవలో స్థానిక కీసర పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు..





**కీసర.** మండల్ లోని రాంపల్లి దయారా వెలిసిన వెంకులోని గుట్టలో వెలసిన శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామి వారికి మాఘ పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ చేయడం అత్యంత శుభప్రదం, ఫలప్రదం, స్వామివారి ఆశీస్సులకు అనుకూలమైన రోజు అని వేదోత్తములైన ఆదిత్య శర్మ, ఆంజనేయ శర్మ, శ్రీనివాస్ శర్మ గార్ల మార్గదర్శనం లో నిర్ణయించబడిన సమయానికి అత్యంత భక్తి శ్రద్ధలతో ఆలయ చైర్మన్ కందాడి హనుమంత్ రెడ్డి మరియు ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యుల ఆధ్వర్యంలో హేమాద్రి వెంకటేశ్వర స్వామివారి గిరి ప్రదక్షణ ఘనంగా జరిగింది. హేమాద్రి వెంకటేశ్వర స్వామి సేవలో స్థానిక కీసర పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హేమాద్రి వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను పల్లకిలో మోస్తూ అత్యంత భక్తితో స్వామి నామస్మరణతో, భక్తి గీతాలతో, భజన పాటలతో, ఆడుతూ పాడుతూ పునర్నిర్మాణానికి ఇతోధికంగా సహకరిస్తున్న ధర్మదాతలు మరియు రాంపల్లి దయారా గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో గిరిప్రదక్షిణ చేయడం జరిగింది. ఆలయ చైర్మన్ కందాడి హనుమంత రెడ్డి గారు మాట్లాడుతూ ఇకనుండి ప్రతి మాసంలో వచ్చే పౌర్ణమి రోజున ఉదయం 5.00 గంటలకు గిరి ప్రదక్షణ ఉంటుంది కావున పెద్ద సంఖ్యలో భక్తులు స్వామి సేవలో పాల్గొని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ లు కామసాని బాలరెడ్డి, గరుగుల మల్లేష్, జాయింట్ సెక్రెటరీ గాడి రాము, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పురుషోత్తం రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులు ద్యాగాల సుధాకర్, వరగంటి నగేష్, బిట్ల గంగ సముద్రం, చొక్కపురం శ్రీరాములు, గురుగుల బాలనర్సింహా, గోక బాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి** : మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందారు. మృతుని కుటుంబాన్ని కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా.. అల్లం తోట బావి తండా పరిధిలోని కళ్యాణవాగు తండాకు చెందిన రాత్లావత్ కుబ్యానాయక్ అనారోగ్యంతో ఆదివారం మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అల్లం తోటబావి గ్రామ సర్పంచ్ రోజా అరుణ్ నాయక్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజయ్, శివప్రసాద్, చంద్రశేఖర్, శంకర్, నర్సింగ్, ఉమాపతి, సుధీర్, శంకర్, తరుణ్, మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చంద్రబాబుగారికి ఈడీ క్లీన్ చిట్ :ధర్మం గెలిసింది

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

**నూజివీడు చీప్ బ్యూరో ఫిబ్రవరి1 నంది పత్రిక** స్కిల్ కేసులో ముఖ్యమంత్రి చంద్రబాబుగారికి ఈడీ క్లీన్ చిట్ అత్యంత సంతోషకరం. అని రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి అన్నారు. ఈడీ ఇచ్చిన క్లీన్ చిట్ జగన్మోహన్ రెడ్డికి చెంపపెట్టు అయిందని మంత్రి పేర్కొన్నారు. ఈడీ క్లీన్ చిట్ తో జగన్మోహన్ రెడ్డి కుట్రలు, కుతంత్రాలు బట్టబయలు అయిందన్నారు. నేరం చేయని పాపానికి చంద్రబాబుగారికి 53రోజులు జైల్లో నిర్బంధించి జగన్ పైశాచికానందం

(న్యాయం, ధర్మాన్ని నమ్ముకున్న చంద్రబాబుగారి నిజాయితీ నేడు ఈడీ క్లీన్ చిట్ తో స్పష్టం అయిందని ఇప్పుడు సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

చంద్రబాబుగారికి జగన్ మచ్చ అంటించాలనుకుంటే .అది పూర్తిగా అవివేకమే అని రుజువు అయిందని ఇప్పుడు మాట్లాడాలని ప్రశ్నించారు.

చంద్రబాబుగారి జోలికి వచ్చి తన గొయ్యి తానే తవ్వుకున్న మూర్ఖుడు జగన్ అని ఘాటుగా స్పదించారు.

ప్రత్యక్షంగా కాని...పరోక్షంగా కాని స్కిల్ కేసుతో చంద్రబాబుగారికి సంబంధం లేదని ఈడీ స్పష్టం చేసిందన్నారు.

ఈ క్లీన్ చిట్ పై జగన్ స్పందించాలని చంద్రబాబుగారికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు..

స్కిల్ కేసులో చంద్రబాబుగారి గురించి తప్పుడు వాగుడు వాగిన వైసీపీ నేతలంతా చంద్రబాబుగారికి క్షమాపణలు చెప్పాలని అన్నారు.

నిజాయితీపరులను ఇబ్బందిపెడితే ఏం జరుగుతుందో 2024ఎన్నికల ఫలితాలే నిలువెత్తు సాక్ష్యం అని అది తెలుసుకోవాలని అన్నారు.

దుర్మార్గులకు, కుట్రదారులకు, అబద్దాలు చెప్పే దుర్మార్గులకు ఈ రాష్ట్ర ప్రజలు తమ మనసుల్లో స్థానం ఇవ్వరు గాక ఇవ్వరని ఘాటుగా స్పందించారు.

# నందినగర్ నివాసం నుంచి ఎర్రవల్లి బయల్దేరిన కేసీఆర్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇవాళ సిట్ విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. హైదరాబాద్ నంది నగర్ లోని కేసీఆర్ నివాసంలోనే సిట్ అధికారులు ఆయనను విచారించారు. విచారణ అనంతరం ఆయన ఎర్రవల్లి ఫాంహౌస్ కు బయల్దేరి వెళ్లారు. సిట్ విచారణ సందర్భంగా నంది నగర్ లోని కేసీఆర్ నివాసం వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వచ్చాయి. విచారణ ముగిసిన అనంతరం, కేసీఆర్ తన నివాసం బాల్కనీలో నిలబడి పార్టీ నాయకులు, కార్యకర్తలకు అభివాదం చేశారు. అనంతరం, బీఆర్ఎస్ ముఖ్య నేతలు, పార్టీ ప్రజాప్రతినిధులతో సమావేశం అయ్యారు. మున్సిపల్ ఎన్నికల గురించి వారికి దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ బలంగానే ఉందని, అయితే, అసమ్మతి లేకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు.

# కూటమి పాలన సంస్కృతి సంప్రదాయాలకు ప్రాధాన్యం కల్పిస్తుంది

## గిరిజన సంస్కృతి వారసత్వ సంపదే

## అరకు చలి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ శిరీషాదేవి

**విశాఖపట్నం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 1 నంది పత్రిక** ఆదివాసీ ప్రాంతాల్లో అభివృద్ధి సంక్షేమాలతో పాటు సంస్కృతి సంప్రదాయాలకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటి చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినఅరకు చలి ఉత్సవాలు ముగింపు రోజైన ఆదివారం రాష్ట్ర గిరిజన శాఖమంత్రి వర్యులు గుమ్మడి సంధ్యారాణి తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివాసీ సంస్కృతి వారసత్వ సంపద లాంటిదన్నారు. సంస్కృతి సంప్రదాయాలకు కూడా కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ఖ్యాతి పొందేలాగున శ్రద్ధ పెట్టడం చాలా మంచిదన్నారు. తద్వారా ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికి బాటలు పడతాయన్నారు. అలాగే అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన ఆర్ట్ మరియు క్రాఫ్ట్ ప్రదర్శన, ప్రముఖ పద్మాపురం గార్డెన్ వారు నిర్వహించిన పూల ప్రదర్శన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. అనంతరం పాడేరులో శంకర్ ఆడిటోరియం ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆదివాసీ గిరిజనుల సంస్కృతి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన పలు ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అలాగే రాష్ట్ర నలుమూలల నుండి అరకు ప్రాంతానికి విశేష స్పందన లభించిందన్నారు. దీనికి ప్రత్యేకంగా శ్రద్ధ వహించిన కూటమి సర్కార్ కి ప్రజల మన్ననలు ఉండాలని కోరారు.



కార్యక్రమంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపురి గంగులయ్య, మాజీ ఎమ్మెల్యే, తెదేపా పాడేరు నియోజక వర్గ ఇంచార్జి గిడ్డి ఈశ్వరి, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ చూా దినేశ్ కుమార్, సంయుక్త కలెక్టర్ శ్రీ పూజ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యం.. సర్పంచ్ ప్రసాద్ గౌడ్



**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి** మండలంలోని బొల్లంపల్లి గ్రామంలో గల ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం కోసం, తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. గ్రామ సర్పంచ్ సత్తూరి ప్రసాద్ గౌడ్ ప్రత్యేక చొరవతో నూతన బోరు మోటర్ ను ప్రారంభించడం జరిగింది. ఆలయంలో ఏళ్ల తరబడి ఉన్న నీటి సమస్యను పరిష్కరించినందున గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చల్లా వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ చొప్పరి.రామకృష్ణ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదయ్య, వెల్దండ వాసవి క్లబ్ అధ్యక్షులు ఆలంపల్లి కృష్ణ, బ్రహ్మచారి, బోజచారి, అంజయ్య చారి, జగన్ చారి, రమేష్ చారి, పడాల వెంకటేష్,కొమ్ము రవి, సిహెచ్ లక్ష్మయ్య, సందీప్, శివ స్వాములు బన్నీ, అల్లాజీ, పారిశుద్ధ కార్మికులు పరమేశ్వర్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

# స్థిరంగా భారతదేశ ఆర్థిక ప్రయాణం



**వికసిత భారత్ దిశగా అడుగులు**

**ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నాం**

**మూడు కర్తవ్యాలు లక్ష్యంగా సాధనే లక్ష్యం**

**ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ రేటు ఆకాంక్ష**

**బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు**

**కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు**

**200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూత**

**మూడు హైస్పీడ్ రైలు కారిడార్ల నిర్మాణం**

**మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు**

**2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా**

**మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు**

**రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా**

**2047 నాటికి సమగ్రాభివృద్ధితో వికసిత్ భారత్ లక్ష్యం**

**కేంద్రబడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ ప్రతిపాదనలు**

భారతదేశ ఆర్థిక ప్రయాణం స్థిరంగా సాగుతోందని, యువశక్తి కేంద్రంగా బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వికసిత్ భారత్ దిశగా అడుగులు వేస్తున్నామని, గ్లోబల్ మార్కెట్లతో పోటీ పడుతూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. లోక్ సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 9వ సారి బడ్జెట్ ప్రవేశపెట్టారు. లోక్ సభలో 2026-27 బడ్జెట్ గురించి నిర్మలా సీతారామన్ ప్రసంగించారు. కేంద్ర బడ్జెట్.. మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు.. కాగా.. 2026-27 ద్రవ్యలోటు 4.3 శాతంగా అంచనా వేశారు. 2027లో రూ.28.70 లక్షల కోట్ల పన్ను వసూళ్లు అంచనా వేశారు. ప్రభుత్వానికి బాసటగా నిలుస్తున్న ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. మూడు కర్తవ్యాలను లక్ష్యాలుగా ప్రకటించారు. ప్రజల ఆశయాలను అందుకోవడమే తమ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచనలతో ఎన్నో కొత్త సంస్కరణలు తీసుకొస్తున్నామని తెలియ జేశారు. ఈ బ్జడెట్ ను యువశక్తి బడ్జెట్‌గా అభివర్ణించారు. ప్రజల ఆకాంక్షలను ఆచరణలోకి తీసుకొస్తున్నామని, రైతులు, దళిత, ఆదివాసీ సమూహాలకు అభివృద్ధి ఫలాలు చేరాలన్నారు. మూడు కర్తవ్యాలను స్ఫూర్తిగా తీసుకుని కర్తవ్యభవన్‌లో రూపొందించిన బడ్జెట్ ఇదంటూ పేర్కొన్నారు. నిర్మాణాత్మక సంస్కరణలతో ఈ కార్యవ్యాలను సాధిస్తామని, ఇది యూనిక్ బడ్జెట్ అని పేర్కొన్నారు. ఆత్మనిర్భరత వల్లే 7 శాతం గ్రోత్ ఉంటుందని అన్నారు. కర్తవ్యం1: సమ్మిళిత ఆర్థిక వృద్ధి. కర్తవ్యం 2: ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం 3: సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని తెలిపారు. బయో ఫార్మా రంగానికి రూ.10 వేల కోట్లు, ఎపి, ఒడిశా, తమిళనాడు, కేరళలో గనుల కారిడార్, మూడు డెడికేటెడ్ కెమికల్ పార్క్‌ల నిర్మాణం చేపడుతామని, ప్రస్తుతమున్న ఎన్ఐపిఇఆర్ఎస్ ఆధునీకరించడంతో పాటు దేశంలో రెండు హైటెక్ టెక్నాలజీ రూమ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కంటైనర్ నిర్మాణ రంగానికి రూ.10 వేల కోట్లు, దేశంలో కొత్తగా మూడు కెమికల్ రీసెర్చ్ పార్కులు, సెమీకండక్టర్ మిషన్ కోసం రూ.40 వేల కోట్లు, జౌళి రంగానికి కేంద్ర బ్జడెట్‌లో చేయూతనివ్వడంతో పాటు మెగా టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం చేపడుతామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. సెమీ కండక్టర్ మిషన్ 2.క్ష ప్రారంభిస్తామని, త్వరలో నేషనల్ ÷బైర్ స్కీమ్ ప్రారంభం, టెక్స్‌టైల్ రంగం అభివృద్ధికి కొత్త పథకం, దేశంలో కొత్త మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు చేయడంతో పాటు ఖాదీ, హ్యాండ్లూమ్, హస్తకళల ప్రోత్సాహానికి పథకం ఏర్పాటు చేస్తామని, అత్యంత నాణ్యత కలిగిన క్రీడా వస్తువుల తయారీకి పథకం ఉంటుందని, 200 పారిశ్రామిక క్లస్టర్స్ ఆధునీకరణకు చేయూతనిస్తామన్నారు. ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు కేటాయించడంతో పాటు ఎస్ఎంఇ రంగానికి రూ.10 వేల కోట్లు ఇస్తామని, మైక్రో సెక్టార్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని, ఆత్మనిర్భర్ భారత్‌కు రూ.2 వేల కోట్లు ఇస్తామని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. నగరాలే దేశ గ్రోత్ ఇంజిన్లు అని, రెండో, మూడో స్థాయి నగరాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, పాట్నా, వారణాసిల్లో షిప్ రిపేర్ ఎకోసిస్టమ్, ఏడు హైస్పీడ్ రైల్ కారిడార్ల అభివృద్ధితో పాటు ముంబై- పుణెళి, పుణెళి-హైదరాబాద్, హైదరాబాద్-చెన్నై రూట్లలో హైస్పీడ్ రైల్ కారిడార్లు నిర్మించడంతో పాటు ఢిల్లీ- వారణాసి, వారణాసి- సిలిగురి మార్గాల్లో హైస్పీడ్ రైల్ కారిడార్ ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని దేశంలో ఉత్పాదకత, పోటీతత్వాన్ని పెంచి సుస్థితర ఆర్థికాభివృద్ధి సాధించడం. మొదటి కర్తవ్యంలో భాగంగా ఈ ఆరు రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు. ఏడు వ్యూహాత్మక, నిర్దేశిత రంగాల్లో ఉత్పాదతక ను వేగవంతం చేయడం, పారిశ్రామిక రంగాన్ని పునరుజ్జీవింపజేయడం వంటివి ప్రధానంగా ప్రస్తావించారు. వికసిత్ భారత్ థీమ్‌గా బడ్జెట్ ఉందన్నారు. సంస్కరణల ఎక్స్‌ప్రెస్ మాదిరిగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఉపాధి, వృద్ధిని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం ఎంతో చేసిందని నిర్మలా సీతారామన్ అన్నారు. 2025లో 350కి పైగా సంస్కరణలు ప్రారంభించినట్లు చెప్పారు.కొన్ని వస్తువులకు పన్నుల మినహాయింపులు, తగ్గింపును ప్రకటించారు. దీంతో పలు వస్తువుల ధరలు తగ్గనున్నాయి. మరికొన్ని వస్తువుల ధరలు మాత్రం మరింత పెరగనున్నాయి. మౌలిక సదుపాయాల కల్పనకు బలమైన ఊతం. దీర్ఘకాలిక ఇంధన భద్రత, స్థిరత్వం వంటివి ప్రతిపాదించారు. టెక్ టూల్ రూమ్స్ ఏర్పాటు, పరిశ్రమలకు విద్యాసంస్థల అనుసంధానం మెగా టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు. 5 సూత్రాలతో ప్రత్యేక కార్యక్రమం. టెక్స్‌టైల్ రంగం కోసం వచ్చే ఐదేళ్లకు రూ.10వేల కోట్లు. జౌళి ఉత్పత్తుల అంతర్జాతీయ బ్రాండింగ్ కోసం ప్రత్యేక కార్యాచరణ రూ.10వేల కోట్లతో వచ్చే ఐదేళ్లకు బయో ఫార్మా శక్తి పథకం. ఫార్మా విద్య, పరిశోధనకు జాతీయ స్థాయిలో మూడు కొత్త విద్యా సంస్థల స్థాపన. రెడో కర్తవ్యం.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు, వారి శక్తి సామర్థ్యాలను పెంపొందించి సుసంపన్న భారత్ దిశగా అడుగులు వేసేలా భాగం చేయడం. ఈ దిశగా ఇప్పటికే అడుగులు పడినట్లు తెలిపారు. గత పదేళ్ల కాలంలో దేశంలో స్థిరమైన ప్రభుత్వం, సంస్కరణల కారణంగా సుమారు 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని వెల్లడించారు. ప్రైవేటు రంగ భాగస్వామ్యంతో మెడికల్ టూరిజం సర్వీసులు. ఐదు రీజినల్ మెడికల్ హబ్స్ ఏర్పాటు. ఆయుష్ కేంద్రాల అప్‌గ్రేడేషన్, సంప్రదాయ వైద్య పరిశోధనకు జామ్‌నగర్‌లో పరిశోధన కేంద్రం ఏర్పాటు. ప్రైవేటు రంగంలో పశువైద్య, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు ప్రోత్సాహం. యువత కోసం వైద్య రంగంలో కొత్త కోర్సుల ఏర్పాటు. యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్ రంగాలకు చేయూత. నేషనల్ డిజిటల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు. ఖేలో ఇండియా మిషన్‌లో భాగంగా క్రీడాభివృద్ధి. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ విజన్‌తో దేశంలోని ప్రతి కుటుంబం, వర్గం, మతం, రంగానికి వనరులు, సదుపాయాలు, అవకాశాలను అందిస్తూ అభివృద్ధిలో అర్థవంతమైన భాగస్వాములుగా చేయడం. రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యం. దివ్యాంగుల కోసం దివ్యాంజన్ కౌశల్ యోజన, దివ్యాంగ్ సహకార యోజన. మానసిక వ్యాధుల చికిత్సకు రాంచీ, తేజ్‌పుర్‌లలో నేషనల్ మెంటల్ హెల్త్ ఇనిస్టిట్యూట్ అప్‌గ్రెడేషన్. భారత్ విస్తార్ (వర్చువల్ ఇంటిగ్రేటెడ్ సిస్టమ్ టు యాక్సిస్ అగ్రికల్చర్ రిసోర్స్) వ్యవసాయ రంగానికి కృత్రిమ మేధను అనుసంధానం చేయడం ద్వారా ఉత్పత్తి పెంపు, మదింపు చేసి, రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకునేలా ప్రోత్సహించడం తూర్పు ప్రాంతంలోని 5 పూర్వోదయ రాష్ట్రాల పర్యాటక ప్రాంతాల అభివృద్ధి, ఇందు కోసం 4వేల ఇ-బస్‌ల అందించటం. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అస్సాం, మణిపూర్, మిజోరం, త్రిపుర రాష్ట్రాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్ అభివృద్ధి.మొదటి రెండు కర్తవ్యాలు దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తే, మూడో కర్తవ్యం ద్వారా 2047 నాటికి సమగ్రాభివృద్ధితో వికసిత్ భారత్‌గా మారడానికి మార్గాన్ని సుగమం చేస్తుందని బడ్జెట్ ప్రసంగం సందర్భంగా నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు.

## దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి సృజనాత్మకత జోడింపు

:'ఆరెంజ్ ఎకానమీ' లక్ష్యంగా ఆయా రంగాల్లో సృజనాత్మకతను ప్రోత్సహించి, భవిష్యత్తులో సృష్టించే ఉపాధి అవకాశాలకు సరిపడే నైపుణ్యాలతో సిద్ధంగా ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా కంటెంట్ క్రియేటర్ ల్యాబ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మీడియా, వినోదం, మేధోసంపత్తి వంటి క్రియేటివ్ రంగాలను సూచించే పదమే ఆరెంజ్ ఎకానమీ. భౌతిక ఉత్పత్తుల కన్నా ప్రధానంగా సృజనాత్మకత, ఆలోచనలు, సాంస్కృతిక సంపద నుంచి వచ్చే విలువను ఇలా పేర్కొంటారు. యానిమేషన్, వీఎఫ్ఎక్స్, గేమింగ్, కామిక్స్, డిజైన్, టూరిజం, వినోదం వంటి రంగాలు ఇందులోకి వస్తాయి.

యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, 2030 నాటికి 20లక్షల మంది నిపుణులు అవసరమని కేంద్ర ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఈ మేర డిమాండ్‌ను అందుకునేందుకు వీలుగా.. ముంబయిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా 15వేల పాఠశాలలు, 500 కాలేజీల్లో ఏవీజీసీ కంటెంట్ క్రియేటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని తాజా బ్జడెట్‌లో ప్రతిపాదించింది. స్టార్టప్‌లను ప్రోత్సహించడం, డిజిటల్, సృజనాత్మక రంగాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించడం, కొత్తతరం సృష్టికర్తలను పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటితోపాటు తూర్పు భారతంలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్ ని ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి వెల్లడించారు. దేశంలో డిజైన్ రంగం వేగంగా విస్తరిస్తున్నప్పటికీ.. శిక్షణ పొందిన డిజైనర్ల కొరత ఉందన్నారు. దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి సృజనాత్మక ఆధారిత రంగాలే చోదకాలని ఆర్థిక సర్వే పేర్కొంది. ఉపాధి కల్పన, పట్టణ సేవలు, పర్యటక రంగాలకు కీలకమని చెప్పింది. ఈ రంగాలకు అపారమైన వృద్ధి సామర్థ్యాలు ఉన్నాయని పేర్కొంది. అయితే, పరిమిత కేంద్రాలు, నైపుణ్యాల్లో అంతరాలు, నియంత్రణ అడ్డంకులు వంటి సవాళ్లు ఉన్నాయని, ఇందుకోసం విధానపరమైన మద్దతు అవసరమని సూచించిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తాజా ప్రతిపాదనలు చేసింది.

# కెసిఆర్ కు సీట్ నోటీసులు.. బీఆర్ఎస్ నేతల ఆందోళన



**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బారాస అధినేత కెసిఆర్ కు సిట్ నోటీసులు జారీ చేయడం పట్ల వెల్దండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్- శ్రీశైలం జాతీయ రహదారిపై వెల్దండ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సింగల్ విండో మాజీ చైర్మన్ జూపల్లి భాస్కరరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ లు మాట్లాడుతూ.. రాజకీయ కుట్రలో భాగంగానే కేసిఆర్ కు నోటీసులు జారీ చేశారని, నోటీసుల పేరుతో బీఆర్ ఎస్ ను ఇబ్బందులు పెట్టాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్టా రాంరెడ్డి, నాగులు నాయక్, కానుగుల జోగయ్య, మాజీ ఎంపీటీసీ లింగం, మాజీ సర్పంచ్ శేఖర్, మాజీ ఎంపిటిసి హనుమంత్ నాయక్, బీఆర్ఎస్వి మండల యూత్ ప్రెసిడెంట్ జంగిలి యాదగిరి, వార్డు సభ్యులు సిర్పనగండ్ల శేఖర్, జంగిలి సునీత ఆనంద్, జంగిలి ప్రసాద్, మంగళగిరి సత్యం, మండల ఉపసర్పంచుల మాజీ అధ్యక్షుడు రాజు నాయక్, యువ నాయకులు పోలే అశోక్, ప్రవీణ్, గోరటి దశరథం పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ కొండల్ యాదవ్ జన్మదిన వేడుకలు

## .ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్




**వెల్దండ ఫిబ్రవరి 01 ప్రతినిధి** పెద్దన్న మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ కొండలు యాదవ్ జన్మదిన వేడుకలు మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. రాబోయే రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అనుభవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, చెర్కూర్ సర్పంచ్ శ్రీనివాస్, బర్కత్ పల్లి ఉపసర్పంచ్ నరసింహ, మాజీ ఉప సర్పంచ్ నిరంజన్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, మాజీ ఎంపీటీసీ లింగం, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కానుగుల జోగయ్య, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ నాగులు నాయక్, వార్డు సభ్యులు సిర్పనగండ్ల శేఖర్, యూత్ అధ్యక్షులు జంగిలి యాదగిరి, పిల్లి శ్రీను, కట్ట అనిల్, వెంకటేష్, భాస్కర్, జంగిలి ప్రవీణ్, ఈదులపల్లి జగన్, జోగు రవికుమార్, రమేష్, రాజు పాల్గొన్నారు.

# మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుదల

కేంద్ర బడ్జెట్ 2026-27 పై ప్రధాని మోదీ స్పందించారు. ఈ పద్దు 140 కోట్ల మంది ఆకాంక్షలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇది సంస్కరణల ప్రయాణాన్ని బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు. మూలధన వ్యయానికి, వృద్ధికి మధ్య సమతూకం పాటించారని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై ప్రశంసలు కురిపించారు. వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గనిర్దేశనర చేస్తుందని, ఇది చరిత్రాత్మక బ్జడెట్ అని కొనియాడారు. బడ్జెట్‌లో ఆత్మనిర్భర్ భారత్‌కు కేటాయింపులు చేశారు. 2047 మిషన్ లక్ష్యాల అనుగుణంగా ఈ బడ్జెట్ ఉంది. త్వరలో ఇండియా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది' అని చెప్పారు. ప్రభుత్వ సంస్కరణల అజెండాను రీఫామ్ ఎక్స్‌ప్రెస్‌గా పిలిచిన మోదీ ఆ ఎక్స్‌ప్రెస్‌కు బ్జడెట్ కొత్త శక్తిని అందించిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు యువతకు అద్భుతమైన అవకాశాలు కల్పిస్తాయన్నారు. భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మాత్రమే ఉండిపోవాలని భారతీయులు అనుకోవడం లేదని, సాధ్యమైనంత వేగంగా మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఇక ఈ పద్దు మహిళా సాధికారతకు నిదర్శనంగా ఉందని, వరుసగా తొమ్మిదిసార్లు దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టి నిర్మలాసీతారామన్ రికార్డు సృష్టించారని ప్రధాని మోదీ కొనియాడారు.



# దేశాభివృద్ధికి దోహదపడేలా బడ్జెట్

### మల్కాజిగిరి ఎంపి ఈటెల రాజేందర్ వ్యాఖ్య



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశాభివృద్ధిలో రాజీ పడకుండా ఉందని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ వ్యాఖ్యానించారు. రూ.53 లక్షల కోట్లకు పైగా అంచనాలతో బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. దేశ ప్రజల హితమే ధ్యేయంగా బ్జడెట్ ఉందని చెప్పుకొచ్చారు. ఢిల్లీ వేదికగా ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడారు. గత బ్జడెట్ కంటే ఎక్కువగా రూ.1.50 లక్షల కోట్ల నిధులను గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కేటయించారని వెల్లడించారు. దేశంలో 7 శాతం జీడీపీ పెరగడానికి యువత, విద్యార్థులను ప్రోత్సహించేందుకు స్టార్టప్‌కి పెద్ద పీట వేశారని తెలిపారు. యువతను ప్రోత్సహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుందని ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్‌కి కేంద్రం రూ.12 లక్షల కోట్ల నిధులు కేటాయించిందని వివరించారు. ప్రతి జిల్లాకు ట్రామా సెంటర్ ఏర్పాటు కానుందన్నారు. కేన్సర్‌తో సహా 17 రకాల మందుల ధరలు తగ్గనున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రంగాల వారీగా.. బ్జడెట్‌లో పెద్దపీట వేశారని చెప్పుకొచ్చారు. దిగుమతులు తగ్గించుకునేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. మొత్తంగా బ్జడెట్‌లో పేదలు, యువత, విద్యార్థులకు పెద్దపీట వేశారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసుపై ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ సీఎం కేసీఆర్ సిట్ విచారణపై స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిందని ఇప్పటికే రుజువైందని తెలిపారు. సిట్‌కి లోబడి విచారణ ఉంటుందని ఎంపీ ఈటల రాజేందర్ వెల్లడించారు.

# వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు

### ఎన్నికల సంఘానికి పెరిగిన కేటాయింపులు

### 25.33 శాతం పెరిగిన నిధుల కేటాయింపు

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ఆదివారంనాడు ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో ఎన్నికల కమిషన్ కు నిధుల కేటాయింపు 25.33 శాతం పెరిగింది. 2025-26లో రూ.304.98 కోట్లుబడ్జెట్‌లో కేటాయించగా, 2026-27 బడ్జెట్‌లో ఈ మొత్తాన్ని రూ.382.22 కోట్లకు పెంచారు. ఎన్నికల సంఘానికి కేటాయించిన నిధుల్లో రూ.367.69 కోట్లు ఎన్నికల సంబంధిత వ్యయం కాగా, తక్కిన మొత్తాన్ని పరిపాలన, నిర్వహణా ఖర్చులకు వెచ్చిస్తారు. రాబోయే రెండేళ్లలో పలు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ప్రస్తుతం రెండో విడత ఎస్ఐఆర్ పక్రియ కొనసాగుతోంది. ఈ పక్రియలో అధికార బీజేపీతో ఎన్నికల సంఘం కుమ్మక్కై పెద్దఎత్తున ఓటర్లను తొలగిస్తున్నారంటూ విపక్షాలు ఆరోపణలు గుప్పిస్తున్న నేపథ్యంలో ఈసీకి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు 25 శాతం పెరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ ఏడాది తమిళనాడు, పశ్చిమబెంగాల్, అస్సాం, కేరళ రాష్ట్రాల్లోఅసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, 2027లో ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లో ఎన్నికలు ఉంటాయి. ఎన్నికల కమిషన్‌కు కేంద్రం కేటాయించిన నిధులను సాంకేతికత, ఎన్నికల నిర్వహణ, ఓటర్ల అవగాహన తదితర కార్యక్రమాల కోసం వినియోగిస్తారు. ఈవీఎంలు, వీవీపాట్ యంత్రాల ఆధునీకరణ, పోలింగ్ కేంద్రాల భద్రతకు కూడా ఈ నిధులు వెచ్చిస్తారు.

# ఏబీఎన్‌పై దాడిని ఖండించిన కేంద్ర మంత్రులు

బీఆర్ఎస్ భవన్ దగ్గరకు కవరేజ్ కోసం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి (ూదీచీ ూాఅఎష్ట్రతీఖుయిఎశీష్ట్రఎ) సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై ఇవాళ(ఆదివారం) బీఆర్ఎస్ కార్యకర్తలు మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు కేంద్ర మంత్రులు వేర్వేరుగా ఓ ప్రకటన విడుదల చేశారు.మీడియా ప్రతినిధిపై దాడి మంచి సంప్రదాయం కాదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అందరూ దీన్ని ఖండించాలని కోరారు. బాధ్యతగల రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. గతంలో మీరు పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నారని.. ఇది మంచి సంస్కృతి కాదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరం: బండి సంజయ్** తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అమానుషమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలకు చెందిన కెమెరా జర్నలిస్ట్ పవన్‌పై బీఆర్ఎస్ గూండాల తీరు బాధకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని ఉద్ఘాటించారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు.

**దాడి అమానుషం: మంత్రి తుమ్మల** తెలంగాణ భవన్ వద్ద ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ కార్యకర్తల దాడి అమానుషమని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. కవరేజ్ నిమిత్తం వెళ్లిన ఏబీఎన్ సిబ్బందిపై బీఆర్ఎస్ గూండాల తీరు బాధాకరమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియాది కీలక పాత్ర అని చెప్పుకొచ్చారు. ప్రజల కోసం పనిచేసే నాలుగవ స్తంభంపై బీఆర్ఎస్ దాడులు చేస్తామంటే చూస్తూ ఉరుకోమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించారు.

## ఇంటింటికీ తిరిగి.. యోగక్షేమాలు అడిగి..

పేదల సేవలో పేరుతో రాష్ట్రప్రభుత్వం చేపట్టిన సామాజిక పింఛన్ల పంపిణీ ఈసారి కూడా ఒక రోజు ముందుగానే చేశారు. సాధారణం గా ప్రతినెలా 1వతేదీన వీటిని అందజేస్తారు. అయితే ఈసారి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఒకరోజు ముం దుగానే ఫించన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తదనుగుణంగా జిల్లావ్యాప్తంగా శనివారమే పంపిణీ చేశారు. ఈ నెలలో విభజిత జిల్లా ప్రకారం జరగ్గా ప్రస్తుత జిల్లాలోని ఆరు నియోజకవర్గాలకు సంబంధించి 2,20,246 మంది లబ్ధిదారులకు రూ.95.22కోట్లు మంజూరయ్యాయి. చలి తీవ్రత, మంచు అధికంగా ఉన్నప్పటికీ ఉదయాన్నే సచివాలయాల సిబ్బంది, వారికి తోడుగా స్థానిక టీడీపీ శ్రేణులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పలుకరించి యోగక్షేమాలు అడిగి మరీ పింఛన్ సొమ్మును అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలతో మంత్రి నుంచి స్థానిక నేతల వరకు తమ ప్రాంతాల్లో ఈ ప్రక్రియలో భాగస్వా ములయ్యారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కలెక్టర్ రాజాబాబు పాల్గొన్నారు. జిల్లాకు చెందిన మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ.స్వామి తన నియోజకవర్గంలోని మర్రిపూడి మండలం కూచిపూడిలో పింఛన్లు పంపిణీ చేశారు. పొన్నలూరు మండలం చెరువుకొమ్ముపాలెంలో మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ నగరంలోని 21వ డివిజన్ ధారావారితోటలో పింఛన్లు పంపిణీ చేయగా ఎస్ఎన్‌పాడులోని ఎస్టీకాలనీలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్.విజయకుమార్ పాల్గొన్నారు. టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శిలో ఈ కార్యక్రమంలో పాల్గొనగా ఇతర చోట్ల కూడా స్థానిక నేతలు, వివిధ స్థాయిల్లోని అధికారుల ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ జరిగింది.

# బడ్జెట్ ప్రతిపాదనలతో మార్కెట్ షేక్

### భారీ అస్థిరతకు లోనైన భారత మార్కెట్లు

బడ్జెట్‌వేళ.. దేశీయ మార్కెట్లు భారీ నష్టాలతో ముగిశాయి. కేంద్రం.. బడ్జెట్ 2026 ప్రవేశపెట్టిన ఈ చారిత్రాత్మక ఆదివారం నాడు భారత స్టాక్ మార్కెట్లు భారీ అస్థిరతకు లోనయ్యాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైనప్పటికీ.. బడ్జెట్ ప్రసంగం ముగిసే సమయానికి ఇన్వెస్టర్లు ఒక్కసారిగా అమ్మకాలకు మొగ్గు చూపడంతో మార్కెట్లు ఒక్కసారిగా నేలకు దిగాయి. నూతన బ్జడెట్‌లో కంపెనీల బైబ్యాక్‌పై పన్ను విధించడం సహా ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీ ట్రాన్సాక్షన్ ట్యాక్స్‌ను పెంచడం మార్కెట్ల పతనానికి కారణమైంది.కానొక దశలో 2400 పాయింట్లకు పైగా పతనమై 80వేల దిగువకు చేరిన సెన్సెక్స్.. చివరకు 1546 పాయింట్లు పతనమై 80,722 వద్ద స్థిరపడింది. 495 పాయింట్ల భారీ నష్టాన్ని చవిచూసిన నిఫ్టీ.. 24,119 వద్ద ముగిసింది. బడ్జెట్ నేపథ్యంలో ఆదివారం అయినప్పటికీ పనిచేసిన మార్కెట్లు.. మదుపర్లకు బ్లాక్‌సండేను మిగిల్చాయి. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజున సెన్సెక్స్, నిఫ్టీలు ఇంత భారీ స్థాయిలో పతనమవడం గత ఆరేళ్లలో ఇదే తొలిసారి. బడ్జెట్ ప్రసంగానికి ముందు ఎ÷-లాట్‌గా ట్రేడైన సూచీలు.. మధ్యలో సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్(ఎస్‌టీటీ) ప్రస్తావన రావడంతో మెల్లగా నష్టాల్లోకి జారుకున్నాయి. తాజా బడ్జెట్‌లో ఎస్‌టీటీని 0.02 నుంచి 0.05 శాతానికి పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది.ఎస్‌టీటీని పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించడంతో బ్రోకరేజీ కంపెనీల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. దీంతో 18 శాతం వరకు ఆయా కంపెనీల షేర్లు ఒక్కసారిగా పతనమయ్యాయి. బీఎస్ఈలో మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీ షేర్లు 18.08 శాతం మేర పడిపోయి.. రూ.2,068కి చేరింది. గ్రో మాతృ సంస్థ బిలియన్ బ్రెయిన్ గ్యారెజీ వెంచర్స్ షేర్లు 13 శాతం మేర క్షీణించి రూ.154కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ 10.4 శాతం పతనమై రూ.296.10కి చేరింది. ఏంజెల్ వన్ స్టాక్ కూడా 11.84 శాతం మేర నష్టపోయి రూ.2,237.95కి పడిపోయాయి. ఫ్యూచర్స్ ట్రేడింగ్‌పై సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ టాక్స్ ను 0.05 శాతానికి పెంచడం ట్రేడర్లలో నిరాశ కలిగించింది. మధ్యతరగతి ప్రజలు, వేతన జీవులు ఆశించిన విధంగా ఆదాయపు పన్ను శ్లాబుల్లో ఎటువంటి ఊరట లభించకపోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. బడ్జెట్‌కు ముందు కొన్ని రోజులుగా మార్కెట్లు పెరగడంతో, కీలక నిర్ణయాల తర్వాత ఇన్వెస్టర్లు లాభాలను స్వీకరించడానికి (ఖసనౌతిబి ః‌నీనీతినిణ) ప్రాధాన్యత ఇచ్చారు.కేంద్ర విత్త మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన బ్జడెట్ 2026పై పలువురు ఆర్థిక నిపుణులు స్పందించారు. ఈ పద్దులో కాలయాపన తప్ప ఏమీ లేదని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ బడ్జెట్‌పై భారీ అంచానాలను పెట్టుకున్న వ్యాపారవేత్తలు సహా సామాన్యులూ నిర్మలమ్మ పెదవి విరిచారు. ముఖ్యంగా వ్యక్తిగత ఆదాయం కలిగినవారికి పన్నుల నుంచి ఉపశమనం లభిస్తుందని భావించిన వేతన జీవులకు నిరాశే మిగలడం విమర్శలకు తావిచ్చింది.

# ద్రవ్యలోటును 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యం

### పన్ను వసూళ్లు రూ.28.70 లక్షల కోట్లుగా అంచనా

### మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు

### వివిధ రంగాలకు కేటాయింపులు

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. గతేడాదితో పోలిస్తే ద్రవ్యలోటు 0.1 శాతం తగ్గినట్టు మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటును 4.3 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. అలాగే రాబోయే ఆర్థిక సంవత్సరంలో పన్ను వసూళ్లు రూ.28.70 లక్షల కోట్లు అని అంచనా వేశారు.ఇక, మూలధన వ్యయం రూ.12.20 లక్షల కోట్లు అని పేర్కొన్నారు. 2026-27బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత కేటాయించారంటే రక్షణ రంగానికి కేటాయింపుల పెరిగాయి. రవాణా రంగం - రూ.5,98,520 కోట్లు,రక్షణ రంగం - రూ.5,94,585 కోట్లు,గ్రామీణాభివృద్ధి - రూ.2,73,108 కోట్లు, హోంశాఖ - రూ.2,55,234 కోట్లు,వ్యవసాయం - రూ.1,62,671 కోట్లు,విద్యా రంగం - రూ.1,39,289 కోట్లు,ఇంధన రంగం - రూ.1,09,029 కోట్లు,ఆరోగ్య రంగం - రూ.1,04,599 కోట్లు,పట్టణాభివృద్ధి - రూ.85,522 కోట్లు, కామర్స్ అండ్ ఇండస్ట్రీ - రూ.70,296 కోట్లు,సోషల్ వెల్ఫేర్ - రూ.62,362 కోట్లు సైంటిఫిక్ డెవలప్‌మెంట్ - రూ.55,756 కోట్లు,ట్యాక్స్ అడ్మినిస్ట్రేషన్ - రూ.45,500 కోట్లు,విదేశీ వ్యవహారాలు - రూ.22,119 కోట్లు,ఫైనాన్స్ - రూ.20,649,ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి - రూ.6,812 కోట్లు కేటాయించారు.

## కేసీఆర్ అజేయుడు.. చిల్లర రాజకీయాలకు వణకడు.. కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్..



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును (ఖజ=) సిట్ అధికారులు ఇవాళ (ఆదివారం) విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ఒత్తిళ్లకు తలొగ్గని వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆదివారం మీడియాతో మాట్లాడారు.తెలంగాణ కోసం సాగిన సుదీర్ఘ పోరాటంలో సెకను కాలం కూడా పక్కకు తప్పుకోని ధీశాలి కేసీఆర్ అని కొనియాడారు. ఈ రాష్ట్రం కోసం ఎన్ని కష్టాలు ఎదురైనా వెనకడుగు వేయని వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. దుష్ట శక్తులకు వ్యతిరేకంగా పర్వతంలా నిలబడిన మనిషి కేసీఆర్ అని, చిల్లర రాజకీయాలు, నీచమైన ఎత్తుగడలకు ఆయన వణికిపోయే వ్యక్తి కాదని.. కేసీఆర్ అజేయుడు అని కొనియాడారు. మూర్ఖులు చరిత్రను సృష్టించడం పక్కన పెడితే.. కనీసం చరిత్రను అర్థం కూడా చేసుకోలేరని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎవరు ఎంత విషం చిమ్మినా.. ఆయన్ను ఏమీ చేయలేరని హెచ్చరించారు. కేసీఆర్ అంటే తెలంగాణ చరిత్ర.. ఆ చరిత్రలో మీరు కనీసం ఒక చిన్న ఫుట్‌నోట్ కూడా కాలేరని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

## కలలో కూడా అనుకోలేదు.. కేసీఆర్ భావోద్వేగం

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఆన్ కెమెరా విచారణ జరుగుతోంది. అయితే, సిట్ విచారణకు ముందు పార్టీ నాయకులతో లంచ్ మీట్‌లో పాల్గొన్నారు కేసీఆర్. ఈ సందర్భంగా గులాబీ బాస్ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. నందినగర్ నివాసం నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఊపిరి పోశానని.. ఉద్యమ రచన చేసిన ఈ ఇంటి గదిలోనే విచారణ ఎదురుకోవాల్సి వస్తుందని కలలో కూడా అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన కోసం ఇదే గదిలో ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపానని అన్నారు. ఇదే గదిలో ఎంతో మందితో చర్చలు జరిపానని.. అలాగే ఈ గదిలోనే తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వ్యూహ రచన చేశామని ఆనాటి సంగతులను గుర్తుచేసుకున్నారు మాజీ ముఖ్యమంతి. ఇప్పుడు ఇదే గదిలో విచారణను ఎదుర్కోవడం దురదృష్టకరమంటూ పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో కేసీఆర్ ఉద్వేగానికి గురయ్యారు. కాగా.. నందినగర్‌లోని నివాసంలో కేసీఆర్‌ను ఐదుగురు సభ్యుల సిట్ బృందం ప్రశ్నిస్తోంది. భవనంలోని రెండో ఫ్లోర్‌లో విచారణ జరుగుతోంది. విచారణ నేపథ్యంలో నందినగర్ నివాసం పరిసరాల్లో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక ఈ కేసులో ఇప్పటికే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు, మాజీ ఎంపీ సంతోష్ రావును సిట్ విచారించి, స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు కేసీఆర్‌ను సిట్ విచారణకు పిలిచిన నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు.

# విదేశీ విద్యకు వెళ్లే వారికి ఊరట

### టాక్స్ కలెక్టడె ఎట్ సోర్స్‌ను 2శాతానికి తగ్గింపు

విదేశీ విద్యా నిధుల ప్రవాహం తగ్గుముఖం పడుతున్న తరుణంలో కేంద్ర బడ్జెలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కీలక ప్రతిపాదనలు చేశారు. విదేశాల్లో చదువుకోవాలనే భారతీయ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఊరట కల్పించే ప్రకటన చేశారు. సరళీకృత చెల్లింపు పథకం కింద విదేశాలకు పంపే విద్యా నిధులపై టాక్స్ కలెక్టెడ్ ఎట్ సోర్స్‌ను తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. విదేశీ విద్యతో పాటు వైద్య అవసరాల కోసం పంపే నిధులపై గతంలో 5శాతం టీసీఎస్ ఉండగా.. దాన్ని 2శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపారు. తాజా ప్రతిపాదనతో రూ.10లక్షల కన్నా ఎక్కువ మొత్తాన్ని విదేశాలకు పంపేవారికి ప్రయోజనం చేకూరనుంది. తాజా ప్రతిపాదనలతో విదేశాల్లో చదువుకోవాలనుకునే విద్యార్థులు ఇకపై తక్కువ పన్ను చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల మధ్యతరగతి కుటుంబాలపై తక్షణ నగదు భారం తగ్గుతుంది. జర్మనీ వంటి దేశాలకు వెళ్లే వారికి దీనివల్ల ఎక్కువ ప్రయోజనమని చెప్పొచ్చు. ఎందుకంటే.. జర్మనీలో విద్యకోసం వెళ్లే విద్యార్థులు అక్కడి 'బ్లాక్డ్ అకౌంట్'లో దాదాపు ?12 లక్షలకు పైగా జమ చేయాల్సి ఉంటుంది. గతంలో 5? ఃఅఃా ఉండేది, ఇప్పుడు అది 2శాతానికి తగ్గించడంతో విద్యార్థులకు కొన్ని వేల రూపాయల మేర ఆదా కానుంది. టీసీఎస్ అనేది అదనపు పన్ను కాదు. దీన్ని ఐటీ రిటర్నుల ద్వారా తిరిగి పొందొచ్చు. వికసిత భారత్‌కు సేవల రంగాన్ని కీలక చోదక శక్తిగా మార్చడంపై దృష్టిసారించే చర్యలను ఈ బ్జడెట్‌లో నిర్మలమ్మ సిఫారసు చేశారు. ఇందుకోసం ఉన్నతస్థాయి 'ఎడ్యుకేషన్ టు ఎంఎ÷-లాయిమెంట్ అండ్ ఎంటర్‌ప్రైజ్' స్టాండింగ్ కమిటీ ఏర్పాటుకు ప్రతిపాదించారు. దీనివల్ల 2047 నాటికి ప్రపంచ సేవల రంగంలో 10శాతం వాటాతో దేశం అగ్రగామిగా అవతరిస్తుందని పేర్కొన్నారు. వృద్ధి, ఉపాధి, ఎగుమతుల సామర్థ్యాన్ని పెంచేందుకు ఈ కమిటీ ప్రాధాన్యం ఇవ్వనుంది. ఉద్యోగాలు, నైపుణ్య అవసరాలపై ఏఐ సహా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతల ప్రభావాలను అంచనా వేసి తదనుగుణంగా చర్యలను ప్రతిపాదించనుంది. ప్రధాన పారిశ్రామిక, లాజిస్టిక్స్ కారిడార్ల సమీపంలో ఐదు విశ్వవిద్యాలయ టౌన్‌షిప్‌లను ఏర్పాటు చేయనున్నట్లు బ్జడెట్‌లో ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో పలు రాష్ట్రాల్లో ఏర్పాటుచేసే ఈ అకెడమిక్ జోన్లలో పలు విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పరిశోధనా సంస్థలు, నైపుణ్య కేంద్రాలు, నివాస సముదాయాలు ఉండేలా ప్రణాళికలు రచించనున్నారు. దేశంలో డిజైనింగ్ పరిశ్రమ వేగంగా విస్తరిస్తున్నప్పటికీ డిజైనర్ల కొరత ఉంది. ఈ నేపథ్యంలో తూర్పు భారతదేశంలో డిజైనింగ్ విద్య, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు ఒక నూతన నేషనల్ డిజైన్‌ఇన్‌స్టిట్యూట్‌ని స్థాపించేందుకు ప్రతిపాదన చేశారు. ఉన్నత విద్యకు సంబంధించి న్స్టిట్యూట్‌లలో గంటల తరబడి విద్యార్థినులు చదువుకోవడం, ప్రయోగ శాలల్లో ఉండటం సవాల్‌గా మారుతోంది. ఈ నేపథ్యంలో విద్యార్థినుల కోసం వీజీఎఫ్/మూలధన సహకారం ద్వారా ప్రతి జిల్లాలో ఒక బాలికల వసతి గృహం ఏర్పాటు చేయాలని బ్జడెట్‌లో ప్రతిపాదించారు. ఆస్ట్రోఫిజిక్స్, ఖగోళ శాస్త్రాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో 4 టెలిస్కోప్ మౌలిక సదుపాయాల సంస్థలను ఏర్పాటు లేదా అప్‌గ్రేడ్ చేయనున్నారు. వీటిలో నేషనల్ లార్జ్ సోలార్ టెలిస్కోప్, నేషనల్ లార్జ్ ఆప్టికల్ ఇన్‌ఫ్రారెడ్ టెలిస్కోప్, హిమాలయన్ చంద్ర టెలిస్కోప్, కాస్మోస్-2 ఎ÷-లానిటోరియం ఉన్నాయి.

# తెలంగాణకు నిరాశ మిగిల్చిన బడ్జెట్

### ఆశించిన కేటాయింపులు ఇవ్వని కేంద్రం

### బడ్జెట్ ప్రతిపాదనలపై భట్టి మండిపాటు



కేంద్ర బడ్జెట్ తెలంగాణను నిరాశకు గురి చేసిందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఈసారి బ్జడెట్‌లో ఆశించిన మేరకు కేటాయింపులు ఉంటాయని భావించినా.. ఈ ఏడాది కూడా అదే జరిగిందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డితో సహా మంత్రులంతా.. ఎంపీల బృందంతో ప్రధానిని, కేంద్ర మంత్రులను అనేక సార్లు కలిశామని అయినా ప్రయోజనం లేదని విమర్శించారు. మూసీ, రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణలకు బడ్జెట్‌లో కేటాయింపులు ఉంటాయని ఆశించామన్నారు. బయోఫార్మాపై ఫోకస్ చేశారని.. దాంట్లో కూడా తెలంగాణను గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసీఐఎల్ లాంటి కంపెనీని హైదరాబాద్‌లో పెట్టింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వమేనన్న భట్టి.. కెమికల్ పార్క్‌లో కూడా హైదరాబాద్‌కు చోటు దక్కలేదని విమర్శించారు. ఆరెంజ్ ఎకానమీలో హైదరాబాద్ కేంద్రం.. . దానిని కూడా ముంబయికి తరలించారని, తెలంగాణ రాష్ట్రం ఏం తప్పు చేసిందని భట్టి ప్రశ్నించారు. రీజినల్ మెడికల్ హబ్ అని మెన్షన్ చేసినా... అందులో కూడా తెలంగాణ లేదని ఆందోళన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన కోసం ప్రధాని, కేంద్ర మంత్రులను కలిసినా సాయం అందలేదన్నారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తించినా...టూరిజం విషయంలో కూడా రాష్ట్రానికి నిధులు కేటాయింపు జరగలేదన్నారు. సమ్మక్క సారలమ్మ దర్శనానికి న్యూజిలాండ్ ట్రైబ్స్ కూడా వచ్చారని.. కానీ, కేంద్రం చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. బ్జడెట్‌లో జరిగిన అన్యాయంపై రాజకీయాలకు అతీతంగా.. రాష్ట్రంలోని ఎంపీలు అందరూ కలిసి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని పేర్కొన్నారు.

## దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణకు దోహదం

### బడ్జెట్‌లో రైతులు, యువతకు పెద్దపీట

### కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై అనేక మంది ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదే సమయంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా నిర్మలమ్మ బడ్జెట్‌ను ప్రశంసించారు. వరుసగా తొమ్మిదోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్ దేశాభివృద్ధి, ఆర్థిక క్రమశిక్షణ, మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్యం, రైతులు, యువత మీద ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. బడ్జెట్‌పై ఆయన ప్రకటన విడుదల చేశారు. విదేశీ టూర్లపై పన్ను తగ్గింపు పౌర విమానయాన రంగానికి మరింత ఊతమిస్తుందని తెలిపారు. 'ప్రధాన మంత్రి వికసిత్ భారత్' లక్ష్యాలను మరింత వేగంగా చేరుకునేందుకు సాయపడుతుందని అన్నారు. అదేవిధంగా పౌర విమానాల విడిభాగాలపై ట్యాక్స్ తగ్గించడం శుభపరిణామమని తెలిపారు. నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బ్జడెట్ స్థిరమైన ఆర్థిక విధానంతో పాటూ పెట్టుబడులు, సంస్కరణ లపై ప్రత్యే దృష్టి పెట్టడం ద్వారా.. దేశానికి మరింత ప్రగతిని, సుస్థిర అభివృద్ధిని తీసుకురాగలిగిందని ఆయన అన్నారు. కొత్త ఆదాయపు పన్ను చట్టం సామాన్యులను మరింత ఆకర్షిస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఏడు నగరాల మధ్య హై స్పీడ్ కారిడార్లు, టూరిజం అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక, డేటా సెంటర్ల ఏర్పాటుకు తోడ్పాటు అందివ్వడం.. ఇలా బ్జడెట్ 2026-27లోని ప్రతి అంశం ప్రగతిని సూచిస్తోందని అన్నారు. 2026-27కి కేంద్ర పెట్టుబడులను గతంలో కంటే అధికంగా రూ.12.2 లక్షల కోట్లకు పెంచడం ద్వారా ప్రభుత్వం తన విజన్ ఏంటనేది స్పష్టం చేసిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఇది ఉపాధి, పెట్టుబడులు, పెట్టుబడిదారుల నమ్మకానికి దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఈ ఏడాది బ్జడెట్‌లో రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక తోడ్పాటు అందిస్తూ ఏపీకి సైతం సింహభాగం కేటాయింపులు జరగడం ఆనందంగా ఉందన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని ప్రధాన పంటగా ఉన్న కొబ్బరి పంటకు తోడ్పాటు అందించే విధంగా తీసుకున్న నిర్ణయం.. ఉద్దాన ప్రాంతానికి మళ్లీ పూర్వ వైభవాన్ని తెస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అదే విధంగా జీడి పంటకు కూడా తోడ్పాటు నిధులు కేటాయించడం శుభపరిణామమని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

# సర్వే చెప్పిన బడ్జెట్ బాణీ!

నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టనున్న 202627 వార్షిక బడ్జెట్ ఎలా ఉండబోతోంది? ప్రస్తుతం ప్రజల ముందు ప్రధాన సమస్యలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, అవినీతి ఇత్యాదులు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో ఇవి ఉన్నాయి. కాంగ్రెస్ హయాంలో... ముఖ్యంగా 2013లో రూపాయి విలువ పతనం... ధరల పెరుగుదల ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కల్పించాయి. ఈ సమస్యల నేపథ్యంలోనే, 2014 పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. ప్రజానీకంలో వున్న అసంతృప్తిని ఆసరాగా చేసుకొని అధికారంలోకి రాగలిగింది. అయితే బీజేపీ పాలనలో కూడా, గత కొద్ది సంవత్సరాలుగా... ధరల పెరుగుదల ప్రజలకు అతి పెద్ద సమస్యగా మారింది. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ప్రభుత్వంలోని వారు చెప్పుకుంటున్నప్పటికీ నేటికి కూడా ధరల అంశం ప్రజలను ఇబ్బంది పెడుతూనే ఉంది. దీనికి అదనంగా... డాలర్‌తో పోలిస్తే రూపాయి రికార్డు స్థాయి పతనం ప్రజలను కలవరపెడుతోంది. అలాగే, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ ధరలు అధికంగానే ఉండడం మరొక కీలకాంశం. డీజిల్ ధర అధికంగా ఉండడం వలన సరుకు రవాణా చార్జీలు పెరిగిపోయి ఫలితంగా సరుకుల ధరలు మరో 5శాతం మేరకు అదనంగా పెరుగుతున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. గత గురువారం నాడు ఆర్థికమంత్రి నివేదించిన ఆర్థిక సర్వేలో ధరల పెరుగుదల అంశానికి సంబంధించి పెద్దగా ప్రస్తావనలూ... పరిష్కారాల సూచనలూ ఏమీ లేవు. నేటి బడ్జెట్‌లో కూడా ఈ అంశానికి సంబంధించి ప్రత్యేక చర్యలు ఉండే అవకాశం లేదు. ఎందుకంటే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలైన తర్వాత అన్ని ప్రభుత్వాల తీరూ తమ ఆదాయాలను పెంచుకుని, ఖర్చులను తగ్గించుకునే విధానం పరిధిలోనే ఉంటోంది. అంటే, ప్రజల మీద సాధ్యమైనంత పన్నుల భారాన్ని మోపడం... మరో ప్రక్కన ప్రజలకు ఇచ్చే రాయితీలైన ఎరువులు, ఆహారం, ఇంధనంపై సబ్సిడీలను క్రమేణా తగ్గిస్తూ పోవడంగానే ఈ విధానాలు ఉన్నాయి. ఈ క్రమంలో ప్రస్తుత బడ్జెట్ కూడా కచ్చితంగా దీనికి మినహాయింపుగా ఏమీ ఉండదు..!

నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తోందని చెప్పనవసరం లేదు. యువజనుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయి. ఈ ప్రధాన అంశానికి సంబంధించి ఆర్థిక సర్వేలో చెప్పుకోదగ్గ ప్రస్తావన లేదు. ఈ నిరుద్యోగ సమస్యకు ఒక కీలక కారణంగా ఉంటోన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కి సంబంధించి ఆర్థిక సర్వేలో ప్రత్యేక ప్రస్తావన ఉన్నప్పటికీ, ఈ సాంకేతిక పరిజ్ఞానం తెచ్చిపెట్టే నిరుద్యోగానికి సంబంధించి ఏం చేయాలో అదేమీ చెప్పలేదు. ప్రస్తుతం నడుస్తోన్న ఆర్థిక సంవత్సర కాలపు (202526) బడ్జెట్‌లో వున్న అనేక పథకాలు ఇప్పటికీ కాగితం మీదే మిగిలిపోయాయి. 2008 ఆర్థిక సంక్షోభ కాలంలో, మన దేశంపై ఆ ప్రభావం పడకుండా నిలువరించిన ప్రధాన అంశమైన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుత ప్రభుత్వం నిర్వీర్యపరుస్తోంది. కోట్లాది గ్రామీణ పేదలకు, ఉపాధి... ఆదాయ సమస్యల నుంచి ఉపశమనం కలిగించిన ఈ పథకం భవిష్యత్తు నేడు ప్రశ్నార్థకమయింది. ఈ నేపథ్యంలో జాతీయ ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు ఎలా ఉంటాయి? ప్రజల కొనుగోలు శక్తి పతనం కావడం మరో ప్రధాన సమస్య. ప్రభుత్వాలు మాత్రం ఈ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేసే బదులు... కార్పొరేట్లకు మరింతగా రాయితీలను కల్పిస్తే... దానంతట అదే దేశంలో పెట్టుబడులు పెరిగి... ప్రజలకు ఉపాధి కల్పన జరుగుతుందనే తలకిందుల ఆలోచనలో కాలం గడుపుతున్నాయి. గత 3035 సంవత్సరాల ఆర్థిక సంస్కరణల కాలంలో జరిగిందంతా ఇదే. బీజేపీ హయాంలో ఈ తరహా ఆలోచనలు మరింత బలంగా అమలు జరుగుతున్నాయి. ఇక, బ్యాంకులకు, కార్పొరేట్లు బకాయిపడ్డ లక్షల కోట్ల రూపాయల మొత్తాలను రైట్ ఆఫ్‌లు చేయడం వంటి అనేక కార్పొరేట్, ధనవంతుల అనుకూల విధానాలు అమలు జరుగుతున్నాయి. మరో ప్రక్కన, దేశంలోని సామాన్య జనం, మధ్యతరగతికి అందించే సబ్సిడీలు, రాయితీలపై రేవడి (ఉచితాలు) కల్చర్ పేరుతో చర్చలు పెట్టి కోతలు విధిస్తున్నారు. నిజానికి, ఈ సొమ్ము కోటానుకోట్ల సామాన్య జనం చేతిలో ఉండాల్సినదే. ఇది దేశ ఆర్థిక వ్యవస్థలో డిమాండ్‌ను కల్పించగలదు. ప్రస్తుతం ఈ డిమాండ్ కొరతే దేశ ఆర్థిక రంగంలోని అనేక సమస్యలకు




కారణం. ఒక ప్రక్కన మన ఆర్థిక వ్యవస్థ తాలూకు లక్ష్యాలు నేడు పలు తీవ్రమైన అంతర్జాతీయ ఎదురుగాలులను ఎదుర్కొంటున్నాయని చెబుతూనే మరో ప్రక్కన 202627 ఆర్థిక సంవత్సరంలో కూడా మన వృద్ధి రేటు 6.8 7.2 శాతంగా ఉండగలదంటూ, ఆర్థిక సర్వే రూపకర్తలు తమ భుజాలను తామే చరుచుకున్నారు. మన స్థూల ఆర్థిక వ్యవస్థ సూచీలన్నీ బాగానే ఉన్నాయంటూ బాకా ఊదుకోవడం. మరో ఆత్మాశ్రయ ధోరణి అంటే, వృద్ధి రేటు బాగుండడం... ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం... బ్యాంకింగ్ రంగం పరిస్థితి ఆరోగ్యకరంగా ఉండడం వంటివి. ఇక్కడ ఈ ఆర్థిక సర్వే గణాంకాల బలుపు మాటున దాగి వున్న వాస్తవ బలహీనతలను విస్మరించింది. ఈ బడ్జెట్‌లోనూ కూడా ప్రజలపై పన్నుల భారాలను తగ్గించే అవకాశం పెద్దగా ఉండదు. ప్రజలకు లభించే సబ్సిడీలు, రాయితీలపై కోతలు మాత్రం కొనసాగే అవకాశమే అధికం. ఆర్థిక సర్వేలోని ఆత్మాశ్రయ పాండిత్య ధోరణులూ... నేల వదిలి సాము చేయడం అనేవి బడ్జెట్‌లో కూడా కొనసాగవచ్చు...!

## కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ... అన్నదాన సేవలకు చిరునామా..!

**-14 ఏళ్లుగా ఆగని అన్నదానం... అర్చకుల ఆదర్శ సేవ... బైలుటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద లక్ష మందికి అన్నదానం**



**నంద్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 1. నంది పత్రిక:** భక్తి అంటే దేవుడి ముందు దీపం వెలిగించడమే కాదు... ఆకలితో ఉన్నవాడికి అన్నం పెట్టడమే నిజమైన ఆరాధన అనే భావనను జీవితంగా మలుచుకున్న వ్యక్తి కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ. గత 14 ఏళ్లుగా మహాశివరాత్రి సందర్భంగా ఆయన శివభక్తులకు అందిస్తున్న అన్నదాన సేవలు నేడు ఆత్మకూరు పరిసర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. నంద్యాల జిల్లా ఆత్మకూరు సమీపంలోని బైలుటి ఆంజనేయస్వామి ఆలయం వద్ద మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ సందర్భంలో ఎవరికీ ఆకలి తెలియకూడదన్న సంకల్పంతో అన్నదాన కార్యక్రమాన్ని నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఈ సేవల ద్వారా ఇప్పటివరకు దాదాపు లక్ష మందికి పైగా భక్తులు భోజనం స్వీకరించారని నిర్వాహకులు తెలిపారు. ఈ అన్నదాన కార్యక్రమం కొత్తూరు సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నాగ పుల్లయ్య శర్మ, వీరయ్య శర్మల ఆధ్వర్యంలో, కంపమల్ల సుబ్బ సత్యనారాయణ శర్మ పర్యవేక్షణలో సక్రమంగా కొనసాగుతోంది. కార్యక్రమ నిర్వహణలో కొత్తూరు దేవస్థానం బ్రాహ్మణ సత్రం శిష్య బృందం అంకితభావంతో సేవలందిస్తోంది. భక్తుల సహకారం, దాతల విరాళాలతో సాగుతున్న ఈ అన్నదాన యజ్ఞానికి అవసరమైన పాలు, పెరుగు మంజూరు కోసం ఇటీవల శ్రీశైల దేవస్థానం ఈవోను కూడా సంప్రదించగా, గత ఏడాది అక్కడి నుంచి సహకారం లభించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీశైలం ఇవో శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి లడ్డు ప్రసాదాలను నారాయణస్వామి అర్చక బృందం ఆధ్వర్యంలో అందజేశారు. కుల, మత భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ భోజనం అందిస్తూ, "అన్నదానం మహాదానం" అనే మాటకు జీవం పోస్తున్న ఈ సేవా కార్యక్రమం---పూజతో పాటు మానవ సేవకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని మనకు గుర్తుచేస్తోందని భక్తులు, స్థానికులు హృదయపూర్వకంగా ప్రశంసిస్తున్నారు.



# ఆత్మగౌరవం కేసీఆర్ సొత్తా?

ఉభయ తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు నిప్పుతో చెలగాటం ఆడుతున్నారా? తమ రాజకీయ ప్రత్యర్థులను సెంటిమెంటుతో కూడిన అంశాలపై టచ్ చేస్తూ తుచ్ఛమైన రాజకీయ ప్రయోజనాల కోసం ధర్మానికి, న్యాయానికి ప్రతీకలమని చెప్పుకొంటున్న మాజీ ముఖ్యమంత్రులు కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డిలపై నిందలు వేస్తున్నారా? నీతి నిజాయతీలకు తాము నిలువెత్తు నిదర్శనమని భావించుకునే ఈ ఇరువురితో పెట్టుకొని సమస్యలు కొనితెచ్చుకుంటున్నారా? ఈ ప్రశ్నలకు సమాధానం అంత ఈజీగా లభించదు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య ముదురుతున్న జగడం విషయానికి వద్దాం. టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇవ్వడంతో తెలంగాణ రాజకీయాలు వేడెక్కాయి. కేసీఆర్‌ను విచారణకు పిలవడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేనని భారత రాష్ట్ర సమితి నాయకులు మండిపడుతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఏమి చేసినా అది లోక కల్యాణం కోసమేనని బీఆర్ఎస్ నాయకులు బలంగా నమ్మారు. ప్రజలను నమ్మింపజూశారు. ఎందుకంటే కేసీఆర్, జగన్‌రెడ్డిల రాజకీయ ఎత్తుగడలు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా ఉంటాయి. తమ సమస్యలను ప్రజల సమస్యలుగా చిత్రీకరిస్తారు. శిఖర సమానులుగా తాము భావించే కేసీఆర్‌కు విచారణల పేరిట నోటీసులు ఇచ్చే సాహసాన్ని అంగుష్ఠ మాత్రుడైన రేవంత్‌రెడ్డి చేయడం ఏమిటి? అని వారు ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ అంటే తెలంగాణ.. తెలంగాణ అంటే కేసీఆర్ అనే వాస్తవాన్ని విస్మరించి ఆయననే విచారిస్తారా? ఎంత ధైర్యం అంటూ మండిపడుతున్నారు. ఆత్మగౌరవం కేసీఆర్ అండ్ కోకు మాత్రమే ఉంటుందా? తెలంగాణ కోసం గతంలో కొట్లాడిన వారికి ఉండదా? అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పులపై విచారణ చేయకూడదా? కేసీఆర్ అండ్ కోకు కష్టం నష్టం జరిగితే తెలంగాణ సమాజం మొత్తానికి కష్టం వచ్చినట్టేనా? ఇదెక్కడి వింత వాదన అని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్‌ను విచారణకు పిలవడం ఇదే మొదటిసారి కాదు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు ఏర్పాటైన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతంలో ఆయనను విచారణకు పిలిచింది. అప్పుడు తెలంగాణ సమాజం ఉలిక్కిపడలేదు. కేసీఆర్‌కు సంఘీభావంగా రోడ్డు మీదకు రాలేదు. తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు ఈ కష్టం ఏమిటని ఆత్మ బలిదానాలకు సిద్ధపడలేదు. ఆ తర్వాత జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, అనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కూడా ప్రజలు కాంగ్రెస్‌కే పట్టం కట్టారు. దీంతో తెలంగాణ సెంటిమెంటును మళ్లీ రగిలించాల్సిన అవసరాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తించారు. ఏ చిన్న అవకాశం లభించినా ఆ దిశగా ఎత్తులు వేశారు. ఇప్పుడు టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావలసిందిగా కేసీఆర్‌కు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావును ఇదే కేసు విషయమై ఇదివరకే విచారించారు. ఇప్పుడు కేసీఆర్ వంతు వచ్చింది. ఇప్పుడు కూడా తెలంగాణ సెంటిమెంటును రగిలించకపోతే మునిగిపోతామని భావిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్‌ను టచ్ చేయడం అంటే తెలంగాణ ఆత్మగౌరవాన్ని టచ్ చేయడమేననే పల్లవిని అందుకున్నారు. కేసీఆర్ అంటే ఏమనుకుంటున్నారు? శిఖర సమానుడైన ఆయనను విచారణకు పిలవడం ఏమిటి? అని బీఆర్ఎస్ నాయకులు విమర్శలు సంధిస్తున్నారు. అయితే చట్టానికి ఎవరూ అతీతులు కారనుకోండి! అధికారంలో ఉన్నప్పుడు కేసీఆర్ అండ్ కో కూడా ఈ మాటలు వాడేవారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టెలిఫోన్ ట్యాపింగ్ జరిగిందా? లేదా? అంటే జరిగిందన్న విషయం బహిరంగ రహస్యం. కర్ణాటకలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతోందని తప్పుబడుతూ కేసీఆర్ సొంత పత్రికలో శుక్రవారంనాడు ఒక కథనాన్ని ప్రచురించారు. ఫోన్ ట్యాపింగ్ కేసీఆర్ హయాంలో జరిగినంత మాత్రాన అందుకు కేసీఆర్ ఎలా బాధ్యుడవుతారని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. నిజమే, ఫలానా వారి ఫోన్లు ట్యాప్ చేయాలని ఏ ముఖ్యమంత్రి కూడా ఫైలుపై రాసి సంతకం చేయరు. ఫలానా వారి ఫోన్లు దొంగచాటుగా వినండి అని మౌఖికంగా మాత్రమే చెబుతారు. ఇప్పుడు సిట్ విచారణలో కూడా కేసీఆర్ దోషి అని తేల్చడం సులువు కాదు. కేసీఆర్‌తో పాటు అప్పుడు చక్రం తిప్పినవారు తాము కోరుకున్న ఫోన్ నంబర్లను ఊరూ పేరూ రాయకుండా నక్సలైట్లతో ముడిపెట్టి సంబంధిత కమిటీల నుంచి ఆమోదం పొందారు. ఈ కారణంగా ఫోన్ ట్యాపింగ్‌తో నాకేమి సంబంధం అని కేసీఆర్ అండ్ కో హూంకరిస్తున్నారు. ఈ కేసులో కేసీఆర్‌ను నేరుగా ఇరికించడం దాదాపు అసాధ్యం. ఈ ధీమాతోనే కేసీఆర్‌నే విచారణకు పిలుస్తారా అని బీఆర్ఎస్ నాయకులు హూంకరిస్తున్నారు. పనిలో పనిగా ఆత్మగౌరవం నినాదం అందుకున్నారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా తట్టుకుంటారు గానీ ఆత్మగౌరవం దెబ్బతింటే తిరగబడతారు. ఈ కారణంగానే నిజాం పాలనలో రజాకార్లను ప్రతిఘటించారు. ఆ తర్వాత దొరల అహంకారాన్ని తట్టుకోలేక తుపాకులు చేతబట్టి నక్సలైట్ ఉద్యమాల్లో పాల్గొన్నారు. నాటి దొరల వారసుడైన కేసీఆర్‌కు ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో మొదటిసారిగా కష్టం వచ్చింది. ఆయన ఆత్మగౌరవం దెబ్బతింటోందని గగ్గోలు పెడుతున్నారు. అయితే ఇప్పుడు యాగీ చేస్తున్నవారంతా కేసీఆర్ పాలనలో ఎంతో మంది ఉద్యమకారుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన విషయాన్ని మరచిపోతున్నారు. ముఖ్యమంత్రిని కలవడానికి నాడు ప్రగతిభవన్‌కు వచ్చిన గద్దర్‌ను లోపలికి అనుమతించకుండా ఎండలో నిలబెట్టడం ఆయన ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదా? తెలంగాణ కోసం ఆయన గజ్జెకట్టి గళం విప్పలేదా? ఉద్యమ సమయంలో జేఏసీ చైర్మన్‌గా వ్యవహరించిన ప్రొఫెసర్ కోదండరాం వంటి వారికి ఏళ్ల తరబడి అపాయింట్‌మెంట్ కూడా ఇవ్వకపోవడం ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం కాదా? ఇలా ఎంతో మందికి అవమానాలు ఎదురయ్యాయి. ముఖ్యంగా కేసీఆర్ దొర పోకడల వల్ల తమ ఆత్మగౌరవం దెబ్బతిందని భావించిన తెలంగాణ సమాజం గత ఎన్నికల్లో ఆయనను ఓడించింది. నాటి తమ దొర పోకడలను మరచిపోయి ఇప్పుడు కేసీఆర్ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని నిందిస్తున్నారు. అక్కడితో ఆగకుండా కేసీఆర్ అంటేనే తెలంగాణ అని, తెలంగాణపై ఆయనకు మాత్రమే పేటెంట్ ఉందని, ఇతరులకు ఆత్మగౌరవం ఉండదని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ కాలం నాటి పరిస్థితులను, వాతావరణాన్ని మళ్లీ తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అప్పట్లో తెలంగాణ రాష్ట్ర సమితి తప్పులను, కేసీఆర్ పోకడలను తప్పుబట్టిన వారిని తెలంగాణ ద్రోహులుగా చిత్రించేవారు. ఇప్పుడు రాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం కావస్తున్నా ఉద్యమ సమయంలో అమలు చేసిన వ్యూహాలకు మళ్లీ పదునుపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఆంధ్రా వాళ్లు, ఆంధ్రా పెత్తనం అని మళ్లీ మొదలెట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆంధ్రా తొత్తు అని నిందిస్తున్నారు. ఈ క్రమంలో చంద్రబాబును వాడుకుంటున్నారు. తెలంగాణ సెంటిమెంటు మళ్లీ పండుతుందో లేదో తెలియదు గానీ, భారత రాష్ట్ర సమితి యంత్రాంగం అంతా అదే పనిలో నిమగ్నమై ఉంది. ఏ చిన్న అవకాశం లభించినా తెలంగాణ సెంటిమెంటును రగిలించే ప్రయత్నం చేస్తున్నారు. ఇందుకోసం తాము పెంచి పోషిస్తున్న సోషల్ మీడియా కూలీలను ప్రయోగిస్తున్నారు. దక్షిణ తమిళనాడులో ఒక ఆచారం ఉంది. ఎవరైనా చనిపోతే కూలి కోసం కొంత మంది వారి ఇళ్లకు వెళ్లి తమ ఇంట్లో వాళ్లు చనిపోయినట్టుగా నటిస్తూ శోకాలు పెడతారు. నిజానికి చనిపోయిన వారితో వారికి ఎటువంటి బంధుత్వం గానీ, ఇతరత్రా అనుబంధం గానీ ఉండదు. కాసేపు ఏడ్చినట్టు చేసి కూలి డబ్బులు తీసుకొని వెళ్లిపోతారు. ఇప్పుడు సోషల్ మీడియాలో బీఆర్ఎస్ వాళ్లు నియమించుకున్న కూలీలు కూడా ఇంచుమించు ఇదే పనిచేస్తున్నారు. కేసీఆర్ అండ్ కోకు ఏ కష్టం వచ్చినా తెలంగాణకు కష్టం వచ్చినట్టుగా ఈ సోషల్ మీడియా కూలీలు ప్రచారం చేస్తున్నారు. ఈ కూలీలు పెట్టే పోస్టులు, వీడియోలు చూసి కేసీఆర్ అండ్ కో మురిసిపోతూ తెలంగాణ సమాజం అంతా అదే భావనతో ఉందన్న భ్రమల్లోకి వెళుతున్నారు.

**టార్గెట్ రేవంత్!** టెలిఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌కు నోటీసులు జారీ అయినప్పటికీ తెలంగాణలో గాలి స్తంభించలేదు. జనం ఎక్కడా రోడ్ల మీదకు రాలేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కేసీఆర్ అండ్ కోకు ద్వేషం ఉందని చెప్పి ప్రజలంతా రేవంత్‌రెడ్డిని ద్వేషించాలని, ద్వేషిస్తారు అని భావించడం అవివేకం అవుతుంది. అయితే కేసీఆర్ అండ్ కో కేవలం తెలంగాణ సెంటిమెంటును మాత్రమే నమ్ముకోకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని దెబ్బతీయడానికి ఇతర ప్రయత్నాలను కూడా అన్వేషిస్తున్నారు. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి పొగలు రాజేయడానికి ప్రయత్నాలు మొదలెట్టారు. రేవంత్‌రెడ్డి పట్ల కాంగ్రెస్ అధిష్ఠానం ఆగ్రహంగా ఉందని, నాయకత్వ మార్పు జరుగుతుందని సోషల్ మీడియాలో తమ కూలీలతో ప్రచారం చేయించడం మొదలుపెట్టారు. నైనీ కోల్ బ్లాక్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారు. కేసీఆర్ సొంత మీడియా భట్టి తరఫున వకాల్తా పుచ్చుకొని అనేక కథనాలు వండి వార్చింది. భట్టి నివాసంలో నలుగురు మంత్రులు సమావేశమై ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా జట్టు కట్టారని ప్రచారం చేశారు. గడచిన కొంత కాలంగా బీఆర్ఎస్ నాయకులు, కేసీఆర్ సొంత మీడియా పోకడలను గమనిస్తే రేవంత్‌రెడ్డిని గద్దె దించడమే వారి అభిమతంగా కనిపిస్తోంది. కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు పెరిగి రేవంత్‌రెడ్డి మాజీ ముఖ్యమంత్రి అయిపోవాలని బలంగా కోరుకుంటున్నారు. అందుకే సందు దొరికితే చాలు ఎక్కడ పడితే అక్కడ చొరబడుతూ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా గ్రూపులను ప్రోత్సహించే పనిని ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఒరిజినల్ కాంగ్రెస్‌కు చెందినవాళ్లంతా రేవంత్‌రెడ్డిపై అసంతృప్తితో రగిలిపోతున్నారని ప్రచారం చేస్తున్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరినవారే అనడంలో సందేహం లేదు. అయితే వివిధ కారణాల వల్ల తెలంగాణ కాంగ్రెస్‌లో బలమైన నాయకులు లేకుండా పోయారు. రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ఎదగకుండా అడ్డుకున్నారు. జైపాల్‌రెడ్డి వంటి వారు కూడా అప్పట్లో నిస్సహాయులుగా మిగిలిపోయి ఢిల్లీకే పరిమితమయ్యారు.

## శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరునికి ఆదివారం పౌర్ణమి రోజున విశేష పూజలు..!

**-స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకము**

**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





**పాణ్యం. ఎస్.కొత్తూరు. నంది పత్రిక. ఫిబ్రవరి 1.** పాణ్యం మండలంలోని ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో ఆదివారం మాఘమాసము పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, కంపమల్ల సురేష్ శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మ ముహూర్తంలో ప్రాతఃకాల పూజలు, గందం అభిషేక పూజలు, రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారి గుడిలో అఖండ దీపారాధన కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నకాల మహా నివేదన సమయంలో స్వామివారికి సర్ప సూక్తంతో సుగంధ ద్రవ్యాలతో మరియు స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకము, పంచామృత అభిషేకం, మహా రుద్రాభిషేకం, మహా నైవేద్యం, మహా మంగళహారతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో యం.రామక్రిష్ణ, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బంది రఫీ తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తాదులందరికి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రతి ఆదివారం మరియు మంగళవారాల లో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తుంటారు.





printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com